## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ     نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ     وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
**Qadian**

www.akhbarbadrqadian.in

సంపుటి 6
సంచిక 17
వార్షిక చందా 575/-రూ॥

**29 ఏప్రిల్ 2021 క్రీ, శ.**     **29 షహాదత్ 1400 హి, శ.**
**16 రమజాన్ 1442 హి, ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَلْیَوْمَ اَکْمَلْتُ لَکُمْ دِیْنَکُمْ
وَاَتْمَمْتُ عَلَیْکُمْ نِعْمَتِیْ
وَرَضِیْتُ لَکُمُ الْاِسْلَامَ دِیْنًا

అనువాదం: ఈనాడు నేను మీ కొరకు మీధర్మమును సమగ్ర మొనర్చి తిని. మీకు చేయవలసిన ఉపకారము నంతయు నేను చేసితిని. ఇస్లాంను మీ కొరకు నేను ధర్మముగా ఎన్నుకొంటిని. (మా యిదాహ్:4)

**నా భవిష్యవాణులు నా జాతికే గాకుండా, ఇస్లాం ధర్మమునకు కూడ ప్రయోజనం చేకూరు స్తుంటాయి. కావున అవి దేవుని వైపు నుండే అవతరించాయి అని చెప్పడానికి ఇదే ఒక గొప్ప ప్రామాణికం.**
**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

**దేవుని దైవవాణి యొక్క ప్రామాణికత:-**

విచారకరమైన విషయమేమనగా, ప్రజలు చిన్న చిన్న దైవవాణులను, ఒకటి రెండు సత్యస్వప్నాలను చూసి గర్వపడు తుంటారు. అంతేగాని దేవుని నుండి అవతరించునట్టి దైవవాణి ప్రామాణికము ఏమిటి?, షైతాన్ ప్రమేయరహిత ప్రామాణికత ఏమిటి? అని ఆలోచించుకోరు. ప్రామాణికము ఏమిటనగా, దాని (దైవవాణి) తో దేవుని సహాయ సహకారములు అవతరి స్తుంటాయి. అంతేగాకా గోప్యమైన విషయాలకు చెందిన వార్తలు మరియు భయాందోళనలను కల్పించునట్టి భవిష్య వాణులు కూడ అందులో ఉండాలి. అలా కానిచో అవి వ్యర్థమై నవిగా, ప్రజలకు ఉపయోగకరమైనవి కాదని భావించబడును. ఒక సమావేశం జరుగుచున్నప్పుడు ఒక వ్యక్తి దూరముగా కూర్చుని, ఒక గొప్ప రారాజు ప్రసంగాన్ని ఆలకించి, నేను ఫలాన చక్రవర్తి ప్రసంగాన్ని విన్నాను అని నలుగురికి చెప్పుకున్నచో దాని వలన అతనికి మరియు ఇతరులకు ఎలాంటి ప్రయోజనం చేకూరును?.గొప్ప గొప్ప చక్రవర్తుల ప్రసంగాల సారంశం ఒక అద్భుత సంకేతాన్ని సృష్టిస్తుంది. వాటిని చూసినచో గొప్ప గొప్ప పండితులే ఫలాన చక్రవర్తి ప్రసంగం ఎంతో వైభవముగా, సామరస్యముగా ఉన్నదని ఎలుగెత్తి చాటుతారు. ఒకవేళ నా దైవవాణులు కూడ ఇతరుల వలే సాధారణమైనవి మరియు వ్యర్థమైనవే అయినచో వాటి లోని ప్రతి ఒక్క దానిలో గోప్యమైన అంశాలు, ఆధిపత్య మును తెలియజేయు భవిష్యవాణులు లేనిచో వాటిని నేను కూడ వ్యర్థమైనవే అని భావిస్తుంటాను. కాని ఎవరైన ముందుగా నాకు నేను లేఖ్రాంను గూర్చి చేసిన భవిష్యవాణికి సమానమైన భవిష్యవాణినే చూపించండి. నా భవిష్యవాణులు నా జాతికే గాకుండా, ఇస్లాం ధర్మమునకు కూడ ప్రయోజనం చేకూరు స్తుంటాయి. కావున అవి దేవుని వైపు నుండే అవతరించాయి అని చెప్పడానికి ఇదే ఒక గొప్ప ప్రామాణికం. నా పట్ల దేవుడు వ్యవహారించు విధానం, నడవడిక మరియు నాకు సహాయం చేయడం కోసం వెలువడునట్టి అతని సంకేతాలను చూసినచో ఆశ్చర్యమేస్తుంది. వాటిలో కొన్ని నా వ్యక్తిత్వానికి చెందినవి కాగా, మరికొన్ని నా సంతానంకు చెందినవి ఉన్నాయి. మరి కొన్ని నా నాలుగుగోడల మధ్యలో ఉన్నటు వంటి వారికి చెంది నవి. మరికొన్ని నా మిత్రులకు, శ్రేయోభిలాషులకు చెందినవి కాగా, మరికొన్ని నా శత్రువులను గూర్చి తెల్పునవి. మరికొన్ని సాధారణ ప్రజానికి చెందినవై ఉన్నాయి. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 281, ప్రచురణ ఖాదియాన్ 2018).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(1216) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్‌లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) " నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది" అని అన్నారు.

(1217) హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒక పనిమీద నన్ను పంపించారు. నేను వెళ్ళాను. నేను ఆ పనిని పూర్తి చేసుకొని వచ్చాను. ఆపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చేరుకొని సలాంను తెలుపగా, హుజూర్ (స) నాకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నా మనస్సులో కల్గిన ఆలోచనలు అల్లాహ్‌కే తెలియును. నేను నా మనస్సులో " నేను ఆలస్యం చేసినందుకే బహుశా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాపట్ల కోపంగా ఉన్నారు కావచ్చును" అని భావించాను. ఆ తరువాత మరల నేను హుజూర్ (స)కు సలాంలు తెలిపాను. అయినా కూడ హుజూర్ (స) ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నా మనస్సు ఇంకా ఎక్కువ బాధపడింది. ఆ తరువాత నేను మరల సలాంను తెలుపగా, అప్పుడు హుజూర్ (స) నాకు సమాధానం ఇచ్చారు. ఆపై " నేను నమాజ్ సల్పుచున్నాను, అందుకే సమాధానం ఇవ్వలేదు" అని తెలిపారు.

వివరణ: హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా గారు రహ్మ ఇలా తెలిపారు. కొందరు ధర్మశాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం సలాంకు సమాధానంను దుఆ రూపంలో మనస్సులో ఇచ్చుకోవచ్చును. అనగా నోటి నుండి వ అలైకుం అస్సలాం అని ఉచ్చరింకుండా మనస్సులో గాని, సంకేతాల ద్వారా గాని సమాధానం ఇవ్వవచ్చును. కాని ఈ విధానాన్ని కూడ ఇమాం బుఖారి గారు పూర్తిగా ఖండించారు. కథనపు సంఖ్య 1216, 1217ల ద్వారా తెలియునదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్‌ను పూర్తి చేసిన తరువాతనే సమాధానం ఇచ్చారు. ఇదే సరైన విధానమని అధికుల అభిప్రాయం. (సహి బుఖారి,సంపుటి 2, ఖాదియాన్ 2006).

**బైబిల్ కథనాలను ఆధారము చేసుకొని ఖుర్ఆన్ కరీంపై ఆరోపణలు చేయడం ఎంతో ఆశ్చర్యకరం. నిశ్చయముగా మేము బైబిల్‌లో ఉన్నటు వంటి కొన్ని కథనాలను చారిత్రక నిదర్శనం కోసం సేకరిస్తుంటాము. అది కూడ ఆ కథనాలు విజ్ఞతకు మరియు ఖుర్ఆన్ కరీంకు మరియు ఇతర చారిత్రక గ్రంథాలకు అనుకూలముగా ఉన్నాయని నిర్ధారించుకున్నప్పుడే.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు యూసూఫ్ అధ్యాయములోని 81వ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెల్పుచున్నారు: కబీరుహుం: ఏ సోదరుడిని గూర్చి ఈ పదాన్ని వాడడం జరిగిందో ఆ సోదరుడి మనస్సులో కొద్ది మేరకు దైవభీతి ఉన్నట్లు మనకు తెలుస్తుంది. ఎందుకనగా అతడు మొదట తన తండ్రికి ద్రోహం చేయకూడదని తన సోదరులను హెచ్చరిస్తుంటాడు. రెండవది అతడు చేసిన వాగ్దానానికి కట్టుబడి ఉంటాడు. అనగా నా తండ్రి అనుమతి ఇచ్చే అంత వరకు లేదా దేవుని ఏదేని తీర్మాణం వచ్చువరకు నేను ఇక్కడి నుండి కదలను అని పట్టుబడుతాడు. దేవుని తీర్మాణం అనగా బహుశా అతని మనస్సులో ఏదైన బలమైన కోరిక కలగడం లేదా అతనికి స్వతంత్రత లభించినచో నేను వారిని తీసుకొని తిరిగి వెళ్ళిపోవుదును అని.

హజ్రత్ యూసూఫ్ అలైహిస్సలాం గారి పెద్ద సోదరుని పేరు రోబిన్. బైబిల్ ప్రకారం ఏ సోదరుడైతే ఆ సమయంలో ఇంటికి వెళ్ళకుండా అక్కడే ఉన్నడో అతని పేరు యహూదా అని తెలుస్తుంది. ఇతడు సోదరులలో నాలుగవ వాడు. క్రైస్తవ రచయితలు ఈ చోట ఖుర్ఆన్ రచించిన వారికి చారిత్ర విజ్ఞానం లేదని, యహూదా విషయాలను రోబిన్ విషయాలుగా చిత్రీకరిస్తుందని ఆరోపణలు చేస్తుంటారు. క్రైస్తవ రచయితలు చేయు ఇలాంటి ఆరోపణలను చూసి నేను చాలా ఆశ్చర్యపో తుంటాను. వారు బైబిల్‌ను అత్యంత గొప్ప చారిత్రాత్మక ఆధారము అనే విధముగా ప్రస్తావిస్తుంటారు. వాస్తవాన్ని చూసి నచో బైబిల్ స్థాయిని దిగజార్చునట్టి ఎన్నో చారిత్రాత్మక ఆధారాలు స్వయముగా క్రైస్తవ లిటరేచర్‌లోనే గలవు. గత చరిత్రను ప్రక్కకు పెట్టిన కూడ, మూసా (అ) జీవిత చారిత్రాత్మక గ్రంథాలలో మూసా (అ) చేసిన ప్రయాణాలను గూర్చి పొందుపర్చిన ప్రస్తావనలను క్రైస్తవ విశ్లేషకులు నిరాధార మైనవని కొట్టిపారేస్తుంటారు. పైగా భూగోళ శాస్త్రము మరియు ఆ కాలపు ఇతర చారిత్రాత్మక గ్రంథాలను ఆధారము చేసుకొని బైబిల్‌లో పొందుపర్చిన కథనాలు వాస్తవానికి భిన్నముగా ఉన్నాయని నిరూపిస్తుంటారు. అలాంటి గ్రంథాన్ని ఆధారము చేసుకొని ఖుర్ఆన్ కరీంపై ఆరోపణలు చేయడం ఎంతో ఆశ్చర్యకరం. నిశ్చయముగా మేము బైబిల్‌లో ఉన్నటు వంటి కొన్ని కథనాలను చారిత్రక నిదర్శనం కోసం సేకరిస్తుంటాము. అది కూడ ఆ కథనాలు విజ్ఞతకు మరియు ఖుర్ఆన్ కరీంకు మరియు ఇతర చారిత్రక గ్రంథాలకు అనుకూలముగా ఉన్నాయని నిర్ధారించుకున్నప్పుడే. నిజానికి చూసినచో బైబిల్ ఎంతగా మార్పు చేర్పులకు గురైనదనగా చివరికి అందులో పేర్కొన్న చారిత్రక ఘట్టాలు కూడ నమ్మశక్యత లేదు. కావున ఇలాంటి పరిస్థితులలో బైబిల్‌ను ఆధారం చేసుకొని ఖుర్ఆన్ కరీంపై ఆరోపణలు చేయడం సమంజనం కాదు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

రెండు మూడు రోజుల క్రితం మార్చి 23వ తేది గడిచిపోయినది. ఆ తేదినే అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపించబడింది. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ తేదినే బైఅత్ తీసుకున్నారు. అందుకే అహ్మదియ్య జమాఅత్‌లో ఈ తేదికి చాలా ప్రాధాన్యత ఏర్పడింది.

మొత్తానికి ఇప్పుడు నేను హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ఉపదేశములను మీ ముందు ప్రస్తావించెదను. వాటి ద్వారా వారి అవతరణ ఉద్దేశం, ఆవశ్యకత, ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, పూర్వీకులు చేసిన భవిష్యవాణులు ఏవిధముగా పూర్తి గావించబడ్డాయి, గావించ బడుతున్నాయి అనే విషయాలు మనకు తెలుస్తాయి.

1300ల సంవత్సరాల తరువాత మరల నేడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతాల ద్వారములు తెరువబడ్డాయి, ప్రజలు తమ కన్నులతో వాటిని వీక్షించారు. దారే ఖత్ని, ఫతావా ఇబ్నే హజర్‌లో పేర్కొన్నట్లుగా రమజాన్ మాసంలో సూర్య చంద్రలకు గ్రహణాలు పట్టాయి. అనగా రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు గ్రహణాలు పట్టాయి. హదీస్‌లో తెల్పబడినట్లుగానే చంద్రునికి గ్రహణపు మొదటి రాత్రి, సూర్యునికి దాని గ్రహణపు మధ్య రోజున గ్రహణాలు పట్టాయి. ఆ సమయంలో వాగ్దానం చేసిన మహ్దీ కూడ ఉన్నారు.

వివిధ జాతులను ఒకే జాతిగా తీర్చిదిద్ది, ఆయా మతాల మధ్య ఉన్న విభేదాలను అంతమొందించి, అందరిని ఒకే మతంలో ఏకం చేయాలని అల్లాహ్ తాలా నిశ్చయించుకున్న కాలం ఇదే. ఈ కాలంను గూర్చియే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తలాతీమే అమ్వాజ్ కాలమని నామకరణం చేశాడు.

“అల్లాహ్ తాలా నేటి కాలపు పరిస్థితులను చూస్తూ, భూమండలం మోసాలు, పాపాలు, మార్గభ్రష్టత్వంతో నిండి ఉండడాన్ని గమనించి, నన్ను సత్యమార్గాన్ని చూపుతూ, సంస్కరించడానికి అవతరింపజేశాడు. నేటి కాలంలో ఈ ప్రపంచ ప్రజలు కూడ 13వ శతాబ్దపు హిజ్రిని పూర్తి చేసుకొని 14వ శతబ్దాపు హిజ్రిలోకి అడుగు పెట్టుచున్నారు. అప్పుడు నేను ఆ ఆదేశానుసారం సాధారణ ప్రజలలో లిఖిత , ప్రకటనల, ఉపన్యాసాల రూపకంగా ప్రకటించాను.

ఇప్పటి వరకు 2లక్షలకు పైగా నా ద్వారా సంకేతాలు బహిర్గతమయ్యాయి. సుమారు 10వేల మంది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వప్నాలలో చూశారు. స్వయముగా హుజూర్ (స) నన్ను బలపర్చినారు. ఈ దేశంలో సత్యస్వప్నంలను తిలకించు ప్రముఖులలో అనేక మందికి సుమారు 3 నుండి 4 లక్షల మంది శిష్యులు ఉన్నారు. అలాంటి ప్రముఖులలో అనేక మందికి వారి స్వప్నాలలో ఈ భవధీయుడు దేవుని నుండి అవతరించబడ్డాడు అని తెలుపడం జరిగింది.

ఇస్లాంను సఫలము చేయు, ఇతర మతాలపై విజయము అందించు పద్ధతిని నేను నా రచనల ద్వారా ప్రవేశపెట్టాను. నా పత్రికలు అమెరికా, ఐరోపాకు చేరుతున్నాయు. అల్లాహ్ తఆలా ఆ జాతికి వివేకము ప్రసాదించెను. ఆ దైవామోదిత వివేకముతో వారు ఈ సత్యమును అర్థము చేసుకున్నారు. కాని ఒక ముస్లిం ఎదుట ఈ సత్యాన్ని ప్రవేశపెట్టగా అతడు కోపముతో ఊగిపోతాడు.

ఇతర మతములను అంతము చేసి ఇస్లాంకు విజయము, శక్తి ప్రసాదించుటకు అల్లాహ్ తఆలా సంకల్పించినాడని నేను పూర్తి నమ్మకముతో గట్టిగా ప్రకటిస్తున్నాను. ఈ దైవ సంకల్పమును ఎదురించు, నివారించు హస్తము, శక్తి నేడు ఎవరికి లేదు. అతడు కోరినది చేయగలడు.

అల్లాహ్ తఆలా నన్ను పంపిన ఉద్దేశములు ఇట్లు గలవు. అల్లాహ్ తఆలా అతని ప్రజల మధ్య ఏర్పడిన దూరమును తొలగించి ప్రేమ, స్వచ్ఛతతో కూడిన సంబంధమును మరల స్థాపింతును. సత్యమును వ్యక్తపరచి ధార్మిక యుద్ధములకు స్వస్తి పలికి శాంతికి పునాది వేయుదును. ప్రపంచములో కనుమరుగైన ధార్మిక సత్యములను మరల వారికి చూపించెదను.

అల్లాహ్ తఆలా తన పవిత్ర వాణి ద్వారా నాకీ శుభవార్త అందించెను. త్వరగా వివిధ జాతులను ఒక జాతిగా మార్చుటకు, శాంతి, సంధి ఏర్పాటు చేయుటకు అల్లాహ్ తఆలా ఈ దేశములో ఈ యజ్ఞానికి నిశ్చయించెను. ఈ విభిన్న జాతులన్ని ఏదో ఒక రోజు ఒక్క జాతిగా మారునని ప్రతి ఒక్కరికి సువాసన వస్తున్నది.

ప్రపంచములో నివసిస్తున్న ప్రజలందరు ప్రత్యేకంగా ముస్లిములు ఈ యదార్థమును అర్థము చేసుకొందురు గాక! వారి ప్రకటనను అర్థము చేసుకొందురు గాక! త్వరగా ఈ మసీహ్, మహ్దీ బైఅత్ చేయుదురు గాక!

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 26 మార్చి 2021, (26 అమాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

هُوَ الَّذِي بَعَثَ فِي الْأُمِّيِّينَ رَسُولًا مِّنْهُمْ يَتْلُوا عَلَيْهِمْ اٰيٰتِهٖ وَيُزَكِّيهِمْ وَيُعَلِّمُهُمُ

الْكِتٰبَ وَالْحِكْمَةَ وَإِنْ كَانُوا مِنْ قَبْلُ لَفِي ضَلٰلٍ مُّبِينٍ ۔ (الجمعة:3)

అనువాదం: నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినిపించును. వారిని పవిత్రులను చేయును. వారికి గ్రంథపు వివేకపు బోధనలను బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడియున్నారు. (జుముఅ:3)

وَاٰخَرِينَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوا بِهِمْ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ (الجمعة:4)

అనువాదం: వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తిమంతుడు. వివేకవంతుడు. (జుముఅ:4)

రెండు మూడు రోజుల క్రితం మార్చి 23వ తేది గడిచిపోయినది. ఆ తేదినే అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపించబడింది. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ తేదినే బైఅత్ తీసుకున్నారు. అందుకే అహ్మదియ్య జమాఅత్‌లో ఈ తేదికి చాలా ప్రాధాన్యత ఏర్పడింది. కావున ప్రతి సంవత్సరం వచ్చునట్టి ఈ రోజు ఖుర్ఆన్ మజీద్ భవిష్యవాణులు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్య వాణుల ప్రకారం ధర్మమును పునరుద్దరింపజేయుట మరియు ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను ప్రపంచములో ఆచరింపజేయునట్లు చూడడమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమనే విషయాన్ని మనకు గుర్తుచేయాలి. అంతేగాకా వారి బైఅత్ చేసిన వారమని ప్రకటించుకునే మనం ఈ ప్రత్యేక ధర్మకార్యమును నిర్వహించుటలో తమ శక్తిసామర్థ్యములకు అనుగుణముగా భాగస్వాములము కావలెయును. దారి తప్పిన మానవాళిని దేవునితో అనుసందానం చేయాలి. ఆపై దాసులు పరస్పరం హక్కులను చెల్లించుకొనునట్లు వారిలో ప్రత్యేక శ్రద్ధను కల్పించాలి. ఇందుకోసం ముందుగా మనం మనలను సంస్కరించుకోవాలి. మొత్తానికి ఇప్పుడు నేను హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ఉపదేశములను మీ ముందు ప్రస్తావించెదను. వాటి ద్వారా వారి అవతరణ ఉద్దేశం, ఆవశ్యకత, ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, పూర్వీకులు చేసిన భవిష్యవాణులు ఏవిధముగా పూర్తి గావించబడ్డాయి, గావించ బడుతున్నాయి అనే విషయాలు మనకు తెలుస్తాయి. వీటి ద్వారా వారి సత్యత కూడ నిరూపితమవుతుంది. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా అనుచర సమాజంలో ఏర్పడినట్లుగా జమాఅత్‌లో ఏర్పడవలసిన పవిత్ర మార్పులను గూర్చి కూడ నేను మీ ముందు ప్రస్తావించెదను. అంతేగాకా అనుచర సమాజం ఏయే ఏయే ఇబ్బందులను ఎదుర్కొన్నదో, నేడు జమాఅత్ సభ్యులు ఏఇబ్బందులను ఎదుర్కొంటున్నారో ఆ విషయాలను కూడ తెలియపర్చుతాను. కావున ఒక జమాఅత్ పరంగా మనం అభివృద్ధి చెందుటకు ఈ విషయాలన్నింటిని గుర్తుంచుకోవాలి. లేనిచో అభివృద్ధి క్షీణించిపోవును. వారు తమ అవతరణ ఉద్దేశమును మరియు సత్యతను గూర్చి దేవుని ప్రమాణ పూర్తిగా ప్రకటనలు చేశారు. నిశ్చయముగా ఆ అంశాలు మన విశ్వాసాన్ని పటిష్టం చేస్తాయి. ఒకవేళ మనం ఈ అంశాలను పదే పదే జ్ఞాపకం చేసుకున్నచో, ఎల్లప్పుడు అనుసరించుటకు ప్రయత్నించినచో తప్పకుండా మన విశ్వాసం కూడ పటిష్ట మవడానికి కారణమవుతాయి. పైగా మనకు మన లక్ష్యంను ఎల్లప్పుడు గుర్తుచేస్తుంటాయి. మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా ఇప్పుడు ఆధారాలను వినిపిస్తాను. అవి మనపై, అన్యులపై, ఆహ్వానించబడేవారిపై తమరే మసీహ్ మౌవూద్ అనే విషయం తేటతెల్లముగా స్పష్టమవుతుంది.

నేను పఠించిన సూక్తిని విశ్లేషిస్తూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఈ విధముగా తెల్పినారు. “ ఈసూక్తి యొక్క భావమేమనగా, ప్రజలు విజ్ఞానం, వివేకంను మర్చిపోయిన కాలంలో, మరియు మానవ స్వభావం, పరిపూర్ణత చెందు మనస్థత్వంలను ఆచరణాత్మకముగా, జ్ఞానపరముగా సంపూర్ణ స్థాయికి చేర్చునట్టి విజ్ఞత పరమైన ధార్మిక జ్ఞానం కనుమరుగై, ప్రజలు మార్గభ్రష్టత్వములో ఇమిడిపోయినప్పుడు అనగా అల్లాహ్ మరియు అతని మార్గదర్శక మార్గం నుండి చాలా దూరం వెళ్ళిన కాలం లో తన సందేశ హరుడిని పంపినవాడే నిజమైన దేవుడు. అలాంటి పరిస్థితులలో అల్లాహ్ తఅలా తన నిరక్షరాస్య సందేశహరుడిని అవతరింపజేయగా, ఆ సందేశహరుడు వారి మనస్సులను పవిత్రం చేశాడు, గ్రాంథిక విజ్ఞానం, వివేకంతో వారిని తీర్చిదిద్దాడు. అనగా సంకేతాలు, మహాత్యముల ద్వారా

వారిని సంపూర్ణ విశ్వాస స్థాయి వరకు చేర్చినాడు. దైవాన్ని గుర్తించునటువంటి తేజస్సును వారి హృదయాలలో వెలుగొందింపజేశాడు. మరల వారు(అ) ఇలా తెలిపారు: మరొక వర్గం ఉన్నది, అది చివరి కాలంలో బహిర్గతమగును. వారు కూడ ముందుగా అంధాకారములో, మార్గభ్రష్టత్వములో ఉంటూ, విజ్ఞానం, వివేకం, నమ్మకాల నుండి దూరముగా ఉండును. అప్పుడు అల్లాహ్ తఆలా వారిని కూడ అనుచరుల రిజ్వానుల్లాహ్ అలైహి ం అజ్మయీన్ రూపంలో ఏకం చేయును. అనగా అనుచరులు చూసిన దృశ్యాలను వారు కూడ వీక్షించెదరు. అలా వారి స్వచ్ఛత, నమ్మకం కూడ అనుచరుల స్వచ్ఛత, నమ్మకంల స్థాయికి చేరుకొనును. "

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన తరువాత వారి స్వచ్ఛతపై మనకు ఈ స్థాయి మేరకు నమ్మకం ఏర్పడాలి. ఈ స్థాయికి తగిన విశ్వాసం ఉండాలి. అనుచరుల స్థాయి మేరకు మనకు కూడ అల్లాహ్ తఆలాపై, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై, ఇస్లాం సత్యతపై విశ్వాసం ఉండాలి. ప్రస్తుతం నేను అనుచరుల జీవిత చరిత్రపైనే జుమా ప్రసంగాలు చేస్తున్నాను. కావున వారి ఉదాహరణలు కూడ మనముందు ఉన్నాయి. వారు ఇలా తెల్పుచున్నారు. పైగా సహీ హదీస్‌లో కూడ ఈ విషయం గలదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తిని విశ్లేషిస్తున్న సమయంలో సల్మాన్ ఫార్సిరజి భుజాలపై తమ చేతులను పెట్టి " లౌ కానల్ ఈమాను ముఅల్లఖన్ బిస్సురయ్య లనాలహు రజులున్ మిన్ ఫోరిసి" అనగా ఒకవేళ విశ్వాసం కృతీకా నక్షత్రం వద్దకు అనగా ఆకాశపు పై చివరి అంచుకు చేరుకున్నను ఫార్సి వంశానికి చెందిన ఒక వ్యక్తి దానిని తీసుకవచ్చును అని తెలిపారు. ఈ వాక్యము ఒకగొప్ప విషయాన్ని తెలియజేస్తుంది. అదేమనగా, చివరి కాలంలో ఫార్సి వంశంలో నుండి ఒక వ్యక్తి జన్మించును. ఆ కాలమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఆకాశంపైకి వెళ్ళిపోవును అని వ్రాయబడింది. అదే మసీహ్ మౌవూద్ కాలం". అనగా ఇస్లామీయ బోధనలు మరియు పవిత్ర ఖుర్ఆన్ బోధనలను పూర్తిగా మర్చిపోతారు. "కావున ఆ ఫార్సి వంశానికి చెందిన వ్యక్తియే మసీహ్ మౌవూద్ అనబడును. ఎందుకనగా క్రైస్తవుల దాడులను ఎదుర్కొనుటకు మసీహ్ మౌవూద్ అవతరించవలెను. ఈ సంకేతాలన్ని క్రైస్తవ ధర్మపు దాడులను గూర్చి తెల్పుచున్నవి. ఆయా దాడుల వలన ప్రజల విశ్వాసం పూర్తిగా దెబ్బతింటుందని కూడ వ్రాయబడింది." కావున వారి కాలంలో అనగా మసీహ్ మౌవూద్ కాలంలో ఈ దాడులు చాలా తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఒక విధముగా చూసినచో వారి తరువాత కూడ చాలా కాలం వరకు ఈ దాడులు కొనసాగుతూనే వచ్చాయి. ఇందుకు చరిత్రయే సాక్ష్యం. "ఈ దాడులనే ఇతర పదాలలో దజ్జాల్ దాడులు అని కూడ అంటారు. ఈ దజ్జాల్ దాడుల సమయంలో అనేక మంది అజ్ఞానులు ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను విడిచిపెట్టెదరు అని కూడ సంకేతాలలో పేర్కొనబడింది. అనేకుల విశ్వాసం కూడ సన్నగిల్లిపోతుంది. ఆ సమయంలో మసీహ్ మౌవూద్ ముఖ్య కర్తవ్యం ప్రజల విశ్వాసంను పునరుద్ధరింప జేయడమే అవుతుంది. ఎందుకనగా దాడులు విశ్వాసంపై చేయబడుతాయి. మరియు లౌకానల్ ఈమాను అనే హదీస్ ఏ ఫార్సి వంశస్తుడిని గూర్చి తెల్పుతుందో ఆ ఫార్సి వంశస్తుడే విశ్వాసాన్ని మరల పునరుద్ధరింప జేయడం కోసం వచ్చును అని తెల్పుచున్నది. కావున ఈ పరిస్థితుల దృష్ట్యా మసీహ్ మౌవూద్ మరియు ఫార్సి వంశస్తుడి కాలం మరియు కర్తవ్యం రెండు ఒకటే. అనగా విశ్వాసాన్ని మరల పునరుద్ధరించాలి. అందుకే మసీహ్ మౌవూద్‌యే ఫార్సి వంశస్తుడని నిర్ధారించబడుతుంది. పైగా వారి సమాజ పక్షమునే వ ఆఖరీన మిన్‌హుం లమ్మ యల్‌హఖూబిహిం అనే సూక్తి నిలబడుతుంది. ఈ సూక్తి అర్థమేమనగా, తీవ్ర అంధాకారమునకు గురైన తరువాత, మార్గదర్శకంను, వివేకంను పొందువారు మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలను, శుభములను కేవలం రెండు వర్గములే వీక్షించును. మొదటి వర్గం, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు పూర్వం తీవ్ర అంధాకారములో మునిగినటు వంటి అనుచర వర్గం. వీరు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన దైవ ప్రవక్త కాలమును పొందినారు. అద్భుతాలను తమ కన్నులారా వీక్షించారు. భవిష్యవాణులు పూర్తిగావడంను చూశారు. వారు కేవలం ఆత్మయే అన్నట్లుగా వారిలో ఒక క్రొత్త పరివర్తనం చోటుచేసుకున్నది. ఇక రెండవ వర్గాన్ని చూసినచో పైన పేర్కొనబడిన సూక్తిలో తెల్పినట్లుగా అనుచరులను పోలిన సమాజం మసీహ్ మౌవూద్ సమాజీకులది. ఎందుకనగా ఈ వర్గీయులు కూడ అనుచరుల వలే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలను వీక్షించును. అంధాకారము, మార్గభ్రష్టత్వము తరువాత మార్గదర్శనం పొందును. ఆఖరీనా మిన్‌హుం అనే సూక్తిలో ఈ వర్గాన్ని మిన్‌హుం అనే భాగ్యంతో అనగా అనుచరులను పోలిన సమాజంగా సత్కరించి పై విషయం వైపు సూచించడం జరిగింది."

మరల ఇలా తెల్పినారు: " నేడు ఇలాగే జరుగుతుంది. అనగా 1300ల సంవత్సరాల తరువాత మరల నేడు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతాల ద్వారములు తెరువబడ్డాయి, ప్రజలు తమ కన్నులతో వాటిని వీక్షించారు. దారే ఖత్నీ, ఫతావా ఇబ్నే హజర్‌లో పేర్కొన్నట్లుగా రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు గ్రహణాలు పట్టాయి. అనగా రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు గ్రహణాలు పట్టాయి. హదీస్‌లో తెల్పబడినట్లుగానే చంద్రునికి గ్రహణపు మొదటి రాత్రి, సూర్యునికి దాని గ్రహణపు మధ్య రోజున గ్రహణాలు పట్టాయి. ఆ సమయంలో వాగ్దానం చేసిన మహ్దీ కూడ ఉన్నారు. ఇలాంటి అద్భుతం భూమ్యాకాశములు సృష్టించబడిన నాటి నుండి ఎన్నడు బహిర్గతం కాలేదు. ఎందుకనగా ఎవరు కూడ నేటి వరకు ఈ చారిత్రక నిదర్శనమును తన పక్షములో నిరూపించుకోలేదు. కావున ఇది కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహత్యములలోని ఒక మహత్యం, దీనిని ప్రజలు తమ కన్నులారా వీక్షించారు. అదే విధముగా మసీహ్ మరియు మహ్దీ కాలంలో ప్రకాశించునని తెల్పినట్టి జుసునైన్ నక్షత్రము కూడ ప్రకాశించుచుండగా వేలాది మంది ప్రజలు చూశారు. అదే విధముగా అగ్ని పర్వతాలు ఉవ్వెత్తున ఎగిసిపడి లావాను చిమ్ముతూ మంటలు మండడంను కూడ వీక్షించారు, తాఫూన్ మహామ్మారి వ్యాపించడం, హజ్‌ను నిలిపివేయడం వంటివాటిని కూడ ప్రజలు తమ కన్నులారా చూశారు. దేశంలో రైలు ప్రయాణించడంను, ఒంటెలు పనికి రాకుండా పోవడం వంటివి కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహత్యములలోని మహత్యములే. అనుచరులు రజియల్లాహు అన్‌హుం అజ్మయీన్ చూసినట్లుగానే ఈ కాలంలో కూడ ప్రజలు వీక్షించారు. ఈ కారణం చేతనే అల్లాహ్ తాలా చివరి వర్గాన్ని మిన్‌హుం అనే పేరుతో పిలిచాడు. ఫలితముగా మహత్యములను చూచుటలో కూడ వీరు అనుచరులను పోలి ఉండాలని ఆశించాడు. ఆలోచించి చూడండి! ఈ 1300ల సంవత్సరాల కాలంలో ప్రవక్తుత్వ విధానపు కాలమును పొందినది ఎవరు?. ఈ కాలంలో సృష్టించబడిన మా జమాఅత్ అనేక రూపాలలో అనుచరుల స్థాయిని కల్గియున్నది. పైగా అనుచరులు చూసిన అద్భుతాలాను, మహత్యములను కూడ వీక్షిస్తున్నది. అనుచరులు పొందినట్లుగా ఈ వర్గం కూడ దేవుని సంకేతాలను, సహాయ సహకారములతో కూడిన నూతనతత్వపు తేజస్సును, నమ్మకమును పొందుతున్నది. అనుచరులు ఎదుర్కొంటున్నట్లుగానే ఈ వర్గం కూడ దేవుని మార్గంలో హేళనలను, హేవగింపులను, దూషణను, దుర్భాషలను, రకరకాల ఇబ్బందులను, దుస్సహాసాలను, ద్వేషాలతో కూడిన బాధలను ఎదుర్కొంటున్నది. అనుచరులు సాధించినట్లుగా ఈ వర్గం కూడ దేవుని స్పష్టమైన సంకేతాలను, దైవ సహాయ సహకారములను, వివేకవంతమైన బోధనల ద్వారా పవిత్రమైన జీవన విధానాన్ని పొందుతున్నది." వివేకవంతమైన బోధనల ద్వారా పవిత్రమైన జీవన విధానాన్ని పొందాలనే చాలా ముఖ్యమైన ఈ విషయాన్ని ఎల్లప్పుడు మన ముందుంచు కోవాలి. ఖుర్ఆన్ కరీంను కూడ తప్పకుండా శ్రద్ధతో పారాయణం చేయాలి.

మరల ఇలా తెలిపారు: అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లు రోధించినట్లుగా వారిలో కూడ అనేకులు నమాజ్‌లలో రోధిస్తుంటారు, సజ్దా ప్రాంతాలను తమ కన్నీటితో తడుపుతుంటారు. అనుచరులు పొందినట్లుగా వారిలో అనేక మందిసత్య స్వప్నాలను వీక్షిస్తున్నారు. దైవవాణులను పొందుచున్నారు. అదే విధముగా అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లు ఖర్చు చేసినట్లుగా వీరిలో అనేక మంది తమ కష్టార్జితం నుండి దేవుని ప్రీతిని కోరుచు దైవ మార్గంలో ఖర్చు చేయువారు కూడ ఉన్నారు. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌లు జీవించినట్లుగానే వీరిలో అనేక మంది తమ మరణాన్ని గుర్తుంచుకొని, మనస్సులను మృదువుగా మార్చుకొంటూ, నిజమైన దార్మికతపై నడుస్తున్నారు." ఇది కూడ చాలా ముఖ్యమైన విషయం, దీనిని కూడ ఎల్లప్పుడు గుర్తుంచు కోవాలి. వారు చాలా ముఖ్యమైన విషయాన్ని ఇక్కడ ప్రస్తావించారు, కావున ఈ విషయాన్ని కూడ ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. " అనుచర రజియల్లాహు అన్‌హుంల జీవిత చరిత్రత ఉన్నట్లుగా. ఇది దేవుని సమాజమే, అందుకే అల్లాహ్ తాలా ఈ సమాజాన్ని తానే స్వయముగా కాపాడుతున్నాడు. రోజు రోజుకు వారి హృదయాలను పరిశుద్ధం చేస్తున్నాడు. వారి మనస్సులను విశ్వాసపు వివేకాలతో నింపుచున్నాడు." కావున ఇవన్నియు మనలో ఉన్నాయా? లేవా?, ఆకాశ సంకేతాల ద్వారా వాటిని మనం ఆకర్షించుకుంటున్నామా? లేదా? అని మనలను మనం పరీక్షించుకోవాలి. మొత్తానికి ఈ జమాఅత్‌లో ఆఖరీనా మిన్‌హుం పదాలలో పేర్కొన్న అంశాలన్ని మనకు కనిపిస్తున్నాయి. దేవుని ఆదేశాలు తప్పకుండా ఒక రోజు పూర్తిగావించబడుతాయి." (అయ్యామే సులహ్, రుహానీ ఖజాయిన్ సంపుటి 14, పుట 304-307).

మరల వారు ఇలా తెలిపారు: వివిధ జాతులను ఒకే జాతిగా తీర్చిదిద్ది, ఆయా మతాల మధ్య ఉన్న విభేదాలను అంతమొందించి, అందరిని ఒకే మతంలో ఏకం చేయాలని అల్లాహ్ తాలా నిశ్చయించుకున్న కాలం ఇదే. ఈ కాలంను గూర్చియే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తలాతీమే అమ్వాజ్ కాలమని నామకరణం చేశాడు. వనుఫిఖ ఫిస్సూరి ఫజమాఆనహుం జమ్అ (కఅఫ్:100) అను సూక్తిని పూర్వ సూక్తులతో జోడించి చూసినచో వచ్చు అర్థమేమనగా, ఏ కాలంలోనైతే ప్రపంచ మతాల మధ్య విద్వేషాలు తలెత్తునో, ఒక మతస్తులు మరొక మతంపై ఒక అల మరో అలపై పడినట్లుగా విరుచుక పడి, ఒకరు మరొకరిని నాశనం చేయాలని ప్రయత్నించెదరో ఆ కాలంలో భూమ్యాకాశములకు అధికారి అయినా అల్లాహ్ తాలా ఈ తాలతిమే అమ్వాజ్ కాలంలో ప్రాపంచిక సాధనాల ప్రమేయం లేకుండానే తన స్వహస్తాలతో ఒక నూతన పరంపరను ప్రారంభించును. ఆ పరంపరలో అర్హత, అవగాహన కల్గిన వారందరిని ఏకం చేయును. అప్పుడే వారు మత ప్రాధాన్యతను అర్థం చేసుకుంటారు. అప్పుడు వారిలో జీవితము మరియు నిజమైన సన్మార్గపు స్ఫూర్తిని నింపడం జరుగుతుంది. దైవాన్ని గుర్తుంచునట్టి పానియాన్ని వారికి త్రాగించ బడును. నేటి నుండి 1300ల సంవత్సరాలకు పూర్వము పవిత్ర ఖుర్ఆన్ చేసిన ఈ భవిష్యవాణి అక్షరఅక్షరం పూర్తిగాకముందే ఈ భూమండలపు జీవితం ముగిసిపోదు. అల్లాహ్ తాలా ఈ చివరి కాలంను గూర్చి కేవలం జాతులన్ని ఒకే జాతిగా తీర్చిదిద్దబడుననే ఒకే ఒక సంకేతామును కాకుండా ఇతర అనేక సంకేతాలను కూడ పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొన్నాడు. పై సంకేతాలే గాకుండా, నదులు ఎన్నో కాలువలుగా చీల్చబడును, భూమిలో దాగిఉన్న అనేక ఖనిజ సంపదలు వెలుగులోకి వచ్చును, భూమిలో కనుమరుగైన అనేక విషయాలను గూర్చిన విజ్ఞానం కూడ పెరిగిపోవును, అనేక సంఖ్యలో పుస్తకాలను ప్రచురించు సాధనాలు కూడ కనుగొనబడును, ఆ రోజులలో ఒంటెలను వదిలి వేయునట్లుగా ఒక నూతన ప్రయాణ సాధనాలు కనుగొనబడును, తద్వారా సమావేశాలు కూడ చాలా సులువుగా నిర్వహించబడును, ప్రపంచ దేశాల మధ్య సులువుగా సంప్రదింపులు కొనసాగును. ఒకరి నుండి మరొకరికి చాలా సులువుగా సమాచారం చేరవేయబడును, (నేటి కాలంలో ఇంకా చాలా సులువైన మాధ్యమాలు అందుబాటులోకి వచ్చాయి.) ఆ కాలంలో ఆకాశంలో

సూర్య చంద్రులకు గ్రహణాలు పట్టును, వీటి తరువాత తావూన్ ప్రభలని ఏ నగరం, ఏ గ్రామము లేని విధముగా భూమండలంపై చాలా భయంకరమైన తావూన్ మహామ్మారి ప్రభలును, ప్రపంచంలో మరణాలసంఖ్య అధికమగును, ప్రపంచం ఖాళి చేయబడును, కొన్ని నగరాలు పూర్తిగా నాశనమొందును, వాటి ఆనవాళ్ళు కూడ లేకుండా పోవును, కొన్ని నగరాలు కొంత మేరకు దేవుని ఆగ్రహానికి గురిఅవును, చివరికి అవి కాపాడబడును. ఆ రోజులు దేవుడు ఉగ్రరూపాన్ని దాల్చు రోజులగును. ఇందుకు కారణం దేవుడు తన దూత కొరకు తన వైపు నుండి బహిర్గతపర్చిన సంకేతాలను వారు అంగీకరించకపోవడము, మానవ సంస్కరణ కొరకు వచ్చినటు వంటి దేవుని సందేశహరున్ని తీరస్కరించడం, వారిని అసత్యుడుని తీర్మాణించడం. ఈ సంకేతాలన్ని" మనం ఉన్నటు వంటి ఈ కాలంలో "పూర్తి గావించబడ్డాయి. వివేక వంతులకు ఇదొక స్పష్టమైన, తేజోవంతమైన మార్గం. ఇలాంటి కాలంలో అల్లాహ్ తాలా నన్ను అవతరింపజేశాడు. నా అవతరణకు నిదర్శనముగా పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన సంకేతాలన్నియు బహిర్గతమయ్యాయి." (లెఖ్చర్ లాహోర్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 182–184).

ఈ నిదర్శనాలన్ని వారి కాలంలో పూర్తిగావించబడ్డాయని చరిత్ర కూడ సాక్ష్యాన్ని ఇస్తుంది. వాటిలో కొన్ని నేటికి కూడ పూర్తి అవుతూ వస్తున్నాయి.

మరల వారు ఇలా తెల్పినారు: "అల్లాహ్ తాలా నేటి కాలపు పరిస్థితులను చూస్తూ, భూమండలం మోసాలు, పాపాలు, మార్గభ్రష్టత్వంతో నిండి ఉండడాన్ని గమనించి, నన్ను సత్యమార్గాన్ని చూపుతూ, సంస్కరించడానికి అవతరింపజేశాడు. నేటి కాలంలో ఈ ప్రపంచ ప్రజలు కూడ 13వ శతాబ్దపు హిజ్రిని పూర్తి చేసుకొని 14వ శతబ్ధాపు హిజ్రిలోకి అడుగు పెట్టుచున్నారు. అప్పుడు నేను ఆ ఆదేశానుసారం సాధారణ ప్రజలలో లిఖిత , ప్రకటనల, ఉపన్యాసాల రూపకంగా ఈ విధముగా ప్రకటించాను. ఈ శతాబ్ధాపు ప్రారంభములో ధార్మిక పునరుద్ధరణ కోసం అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించిన వాడను నేను. తద్వారా భూమండలంపై కనుమరుగైన విశ్వాసాన్ని మరల తీసుకవచ్చి, దేవుని నుండి శక్తిని పొంది, అతని హస్తాల ఆకర్శనతోనే ప్రపంచాన్ని సంస్కరణ, ధార్మికత, సన్మార్గములో నడుచునట్లు ప్రోత్సహిస్తూ, ప్రాపంచీకుల ఆచార వ్యవహారాలలో ఉన్నటువంటి తప్పిదాలను దూరం చేయుదునని చాటిచెప్పాను. నా ఈ ప్రకటనపై కొన్ని సంవత్సరాలు గడిచిపోగానే " ఈ సమాజం కొరకు అనాధి నుండి వాగ్దానం చేయబడిన మసీహ్ మరియు చివరి కాలంలో ఇస్లాం క్షీణదశలో ఉన్నప్పుడు, మార్గభ్రష్టత్వం వ్యాపిస్తున్న సమయంలో ప్రత్యక్షముగా దేవుని నుండి మార్గదర్శ మును పొందుతూ, ఆ ఆకాశ సంపదలను మరల ప్రజల ముందు నూతనత్వంతో ప్రవేశ పెట్టువాడిని గూర్చి దైవ నిర్ణయం నిర్దేశించిన, నేటి నుండి 1300ల సంవత్సరాల పూర్వం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ శుభవార్తను అందించిన వ్యక్తిని నేనే అని " దైవవాణి ద్వారా నాపై స్పష్టము చేయబడడం జరిగింది. ఈ క్రమంలో దైవ సంభాషణల పరంపర, దైవవాణుల పరంపర ఏ స్థాయిలో కొనసాగాయి అనగా ఆ స్పష్టత, క్రమబద్ధీకరణ వలన ఎలాంటి అనుమానాలు, సంకోచాలు కలుగలేదు. అవతరించు ప్రతి దైవవాణి ఒక మేకు వలే మనస్సులో గట్టిగా నాటుకపోయినది, ఆ దైవవాణుల పరంపర, వాటి అసంఖ్యాకత, వాటి వైభవోపేతమైన మహాత్యములు నాకు ఇవి ఏకేశ్వరుడైన అల్లాహ్ వాక్యములే అనే నమ్మకాన్ని కల్గించాయి. అతని వాక్యములే పవిత్ర ఖుర్ఆన్. ఇక్కడ నేను తౌరాత్ మరియు ఇంజీల్ పేర్లను ప్రస్తావించ దలుచుకోలేదు. ఎందుకనగా తౌరాత్ మరియు ఇంజీల్‌లో మార్పులు చేర్పులు చేయువారు చాలా అధికముగా మార్పులు చేశారు. కావున ఇప్పుడు వాటిని దేవుని గ్రంథాలని అనలేము. మొత్తానికి నాపై అవతరించినటు వంటి దైవవాణి ఎంత నమ్మకమైనది, ఎంత ఖచ్చితమైనదనగా వాటి ద్వారా నేను నా దేవున్ని పొందాను. ఆ దైవవాణులు నన్ను ఆకాశ సంకేతాల ద్వార పటిష్టమైన విశ్వాస స్థాయికి చేర్చడమే గాకుండా, వాటి ప్రతి భాగాన్ని దేవుని వాక్య సంకలనమైన పవిత్ర ఖుర్ఆన్‌తో జోడించి చూడగా, అవి అందుకు అనుగుణముగానే కనిపించాయి. పైగా వాటిని బలపర్చడం కోసం ఆకాశం నుండి వర్షం వలే సంకేతాలు వెలువడ్డాయి. ఆ రోజులలోనే రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు గ్రహణాలు పట్టాయి. ఆ రోజులలోనే పంజాబ్‌లో తీవ్రముగా తావూన్ వ్యాపించింది. పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ భవిష్యవాణి ముందు నుండే గలదు. ఆ రోజులలో గత్తర వంటి వ్యాధులు వ్యాపిస్తాయని ప్రవక్తలు కూడ భవిష్యవాణి చేశారు. కావున అలాగే జరిగింది. ఏ నగరం, ఏ గ్రామము వ్యాధి రహితముగా ఉండదని పేర్కోనబడెను. కావున అలాగే జరిగింది. నేటికి జరుగుతున్నది. ఆ దేశంలో తావూన్ ఆనవాళ్ళు కూడ లేని సమయంలో అనగా సుమారు నేటి నుండి 22 సంవత్సరాలకు పూర్వం తావూన్ వ్యాపించడానికి ముందు తావూన్ వ్యాపిస్తుందనే వార్తను అల్లాహ్ తాలా నాకు అందించాడు. " (తజ్కిరత్తుషహాదతైన్, రుహాని ఖజాయిన్ 20, పుట 3–4).

మరల వారు (అ) తమ వాగ్దానమును గూర్చి ఈ విధముగా తెలిపారు.

"నేను నిర్ధేశిత సమయానికి అవతరించిన వాడను. నా కోసం రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు ఖుర్ఆన్, హదీస్, ఇంజీల్ మరియు ఇతర ప్రవక్తల సువార్త వాణుల ప్రకారం గ్రహణాలు పట్టాయి. ఎవరి కాలంలో ప్రవక్తలందరి మరియు పవిత్ర ఖుర్ఆన్ సువార్త వాణుల ప్రకారం ఈ దేశంలో మహత్యముగా తావూన్ వ్యాధి సంకేతముగా వ్యాపించినదో ఆ వ్యక్తిని నేను. హదీస్‌ల ప్రకారం ఎవరి కోసం హజ్‌ను నిలువరించడం జరిగిందో ఆ వ్యక్తిని నేను. మసీహ్ ఇబ్నే మరియం సమయంలో వెలిసిన నక్షత్రం మరల ఎవరి కోసం ఈ కాలంలో వెలసినదో ఆ వ్యక్తిని నేను. ఎవరి కోసం ఈ దేశంలో రైలు ప్రయాణం ప్రారంభమై ఒంటెలను వ్యర్థముగా వదిలి వేయడం జరిగిందో ఆ వ్యక్తిని నేను. అతి సమీపంలో ఒక విధముగా చూసినచో అతి త్వరలో మక్కా మరియు మదీనా మధ్యలో కూడ రైలు ప్రయాణం కొనసాగును. ఫలితముగా ఒంటెలన్ని వదిలి వేయబడును. గతంలో ఎక్కడైతే రహదారి మార్గల ద్వార సంప్రదింపులు కొనసాగేవో ఆయా ప్రాంతాలలో కూడ రైలు ప్రయాణాలు కొనసాగుతున్నాయి. 1300ల సంవత్సరాలుగా ఒంటెలపైనే ప్రయాణాలు కొనసాగించేవారు. అలా 1300ల సంవత్సరాలుగా కొనసాగుతున్న శుభప్రదమైన ఒంటెల ప్రయాణం కనుమరుగైపోవును. అప్పుడు ఆ ఒంటెలను గూర్చి సహి ముస్లింలో పొందుపర్చబడిన హదీస్ సత్యముగా నిలుచును. **లియుత్‌రకన్నల్ ఖిలాసు ఫలా యుస్‌ఆ ఇలైహా** అనగా మసీహ్ కాలంలో ఒంటెలు పనికి రానివిగా వదిలివేయబడును. ఎవరు కూడ వాటిపై ప్రయాణం చేయరు. అదే విధముగా ఎవరి కొరకు వందల సంకేతాలు బహిర్గతమవునో ఆ వ్యక్తిని కూడ నేనే. ఇలా సంకేతాలలో నాతో పోటిపడి నాపై ఆధిపత్యమును వహించు వ్యక్తి ఈ భూమండలంపై ఎవరైనా ఉన్నారా?. ఎవరి చేతిలో నా ప్రాణాలు ఉన్నాయో ఆ దేవుని సాక్షిగా తెల్పునదేమనగా, ఇప్పటి వరకు 2లక్షలకు పైగా నా ద్వారా సంకేతాలు బహిర్గతమయ్యాయి. సుమారు 10వేల మంది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వప్నాలలో చూశారు. స్వయముగా హుజూర్ (స) నన్ను బలపర్చినారు. ఈ దేశంలో సత్యస్వప్నంలను తిలకించు ప్రముఖులలో అనేక మందికి సుమారు 3 నుండి 4 లక్షల మంది శిష్యులు ఉన్నారు. అలాంటి ప్రముఖులలో అనేక మందికి వారి స్వప్నాలలో ఈ భవధీయుడు దేవుని నుండి అవతరించబడ్డాడు అని తెలుపడం జరిగింది. వారిలో కొందరు నేను వాగ్దానం చేయుటకు 3 సంవత్సరాల ముందే ఈ లోకం నుండి పరలోకానికి వెళ్ళిపోయారు. వారిలో ఒకరు మహోన్నతులైన గులాబ్‌షా గారు. ఈ గులాబ్ షా గారు లుధియానా జిల్లాలో ఉండేవారు. వీరు జమాల్ పూర్ వాస్తవ్యులైన క్రీ॥శే॥ మియాఁ కరీం భక్ష్ గారికి ఈసా ఖాదియాన్‌లో అవతరించును, లుధియానకు వచ్చునని తెల్పినారు. మియాఁ కరీం భక్ష్ ఒక స్వచ్ఛమైన, దైవారాధన గల పెద్ద వయస్కులు. వారు నన్ను లుధియానాలో కలుసుకున్నారు. ఆ సమయంలో గులాబ్‌షా గారి సువార్తను కరీం బక్ష్ నాకు వినిపించారు. అందుకే మౌల్వీలు వారిని చాలా ఇబ్బందులకు గురి చేశారు, అయినా కూడ వారు ఏ మాత్రం భయపడలేదు. అంతేగాకా మియా భక్ష్ గారు మరల తమ శిష్యులకు " ఈసా ఇబ్నే మరియం సజీవంగా లేడని, మృతి చెందినాడని, మరల ఈ ప్రపంచానికి తిరిగి రారని, ఈ సమాజానికి మిర్జా గులాం అహ్మద్‌యే ఈసా అని, దైవ శక్తి, మహాత్యములు వారిని మొదటి ఈసాతో పోల్చినట్లుగా, దైవ సన్నిధిలో వారికి ఈసా అని నామకరణం చేసిన విషయాన్ని కూడ తనకు గులాబ్ షా తెల్పినారని " వివరించారు. మరల ఇలా తెలిపారు. ఓ కరీం బక్ష్! అనగా గులాబ్ షా గారు తన శిష్యునితో అన్నారు. ఓ కరీం బక్ష్! ఆ ఈసా అవతరించిన తరువాత మౌల్వీలు ఏ విధముగా వారిని ఇబ్బందులకు గురి చేయుదురో నీవు చూస్తావు. మౌల్వీలు వారిని తీవ్రముగా వ్యతిరేకిస్తారు, అయినా కూడ మౌల్వీలు సఫలీకృతులు కాలేరు అని తెలిపారు. నేటి వరకు కూడ మౌల్వీలు నిరాశ నిశృహలకే గురవుతున్నారు. ఖుర్ఆన్ అనువాదంలో వ్రాసిన తప్పుడు అనుబంధాలను దూరం చేయుటకే వారు అవతరించెదరు. ఖుర్ఆన్ యొక్క సత్య బోధనలనే వారు ప్రపంచానికి పరిచయం చేస్తారు. ఈ సువార్తవాణిలో ఆ మహాత్ముడు ఎంతో స్పష్టముగా నీవు ఈసాను చూసెంత వయస్సును పొందునని కరీం బక్ష్‌కు సూచన ప్రాయముగా తెలిపెను. (తజ్కిరత్తుష్షహాదతైన్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 35–37) అనగా ఈ భవిష్యవాణలో తన శిష్యుని వయస్సును తెలుపడం జరిగింది.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లన్నారు: " దేవుని పేరు క్షమాప్రపూర్ణుడని గుర్తుంచుకొనుము. అలాంటప్పుడు పశ్చత్తాపమునకు గురైనవారిని అతడెందుకు క్షమించడు?. ఇటువంటి తప్పిదములు ప్రజల్లో ఏర్పడినవి. ఇలాంటి తప్పిదములలో జిహాద్ కూడ ఒకటి. నాకు ఆశ్చర్యము కలుగుతుంది. జిహాద్ నిషేధించ బడెనని నేను చెప్పినప్పుడు కండ్లు ఎర్రబారుతాయి. రక్త పాతాన్ని సృష్టించు మహ్దీ గురించి ఉన్నటు వంటి హదీసులు అనుమానాస్పదమైనవని వారే స్వయంగా ఒప్పుకుంటారు. ఇదే అభిప్రాయము ఢిల్లీ నివాసులైన మియాఁ నజీర్ హుసేన్ వ్యక్తపరిచారు. ఇంకా మరికొందరు ఉలమాలు (విద్యావంతులు) కూడ ఇదే విషయమును ఇప్పుడు తెలుపుతున్నారు. వారు జిహాద్‌ను ప్రోత్సహించు వారిని వ్యతిరేకిస్తారు. అయినా కూడ నన్నెందుకు అసత్యుడని అంటారు?. నిజమైన విషయమేమనగా యుద్ధములకు స్వస్తి పలకడమే మసీహ్ మౌవూద్, మహ్దీ కర్తవ్యము. అతడు రచనలతో, ప్రార్థనలతో, కృషితో ఇస్లాంకు పేరు ప్రతిష్టలు చేకూర్చును. కావున వారిని విశ్వసించే వారు కూడ నేడు రచనలు, ప్రార్థనలు, పట్టుదలతో పని చేయవలెను. వారు (అ) ఇలా అన్నారు. విచారము! ప్రజలకు ఈ విషయము అర్థము కాదు. ఎందుకనగా ప్రాపంచికము వైపు వున్నటువంటి శ్రద్ధ ధర్మము వైపు లేదు. విశ్వసించిన తర్వాత కూడ మన శ్రద్ధ మరల అధికముగా ప్రాపంచికము వైపు తిరిగి పోలేదు కదా అని మనము కూడ మన పరిస్థితులను పరిశీలించుకోవలెను. ప్రాపంచిక మలినము, అపవిత్రతలో మునిగిన వారు పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానములు కలుగునని ఎలా ఆశించగలరు. అక్కడ స్పష్టముగా ఇట్లు వ్రాసి వున్నది. లా యమస్సుహు ఇల్లల్ ముతహ్హరూన్. (అల్ వాఖిఅతు : 80) ఈ విషయమును కూడ హృదయపూర్వకముగా వినండి. నా అవతరణ ముఖ్య ఉద్ధేశమేమిటని కూడ మీరు మనస్ఫూర్తిగా వినండి. నా అవతరణ ముఖ్య ఉద్ధేశమేమిటి? ఇస్లాంను పునరుద్దరిస్తూ, సహాయ అందించడమే నా అవతరణ ఉద్ధేశము, లక్ష్యము. ఏదో నూతన శాసనము నేర్పుతానని, నూతన ఆదేశములు వెల్లడిస్తానని లేదా ఏదో క్రొత్త గ్రంధమును తీసుకవస్తానని దీని భావము కానే కాదు. ఎవరైనా ఇలా ఆలోచించినచో అతడు గట్టి దుర్మార్గుడు, అధర్ముడగును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా శాసనము, ప్రవకృత్వము అంతమైనది. భవిష్యత్తులో ఎలాంటి శాసనము అవతరించదు. పవిత్ర ఖుర్ఆన్ ఉత్తమోత్తమ గ్రంథము. ఇందులోని ఒక్క అక్షరము లేదా బిందువులో హెచ్చుతగ్గుదలకు అవకాశము లేదు. కాని హజ్రత్ ముహమ్మద్

సల్లల్లాహు అలైహి వసల్లం శుభములు, ఆశీస్సులు, పవిత్ర ఖుర్ఆన్ బోధన, మార్గదర్శన ఫలములు ముగియలేదనే విషయము వాస్తవము. అవి ప్రతి కాలములో తాజాగా లభించును. ఆయా శుభములు, ఆశీస్సులను నిరూపించుటకే అల్లాహ్ తఆలా నన్ను నిలబెట్టెను. ఇస్లాం ప్రస్తుత పరిస్థితి ఎవరికి తెలియనిది కాదు. ముస్లిములు అన్ని రకాల బలహీనతలు, క్షీణతకు గురగుతున్నారని, అన్ని రంగాలలో వారు దిగజారి పోతున్నారని ఎకగ్రీవంగా అంగీకరిస్తున్నారు. (ఇప్పుడు మరింత దుష్ట స్థితిని మనము చూస్తున్నాము.) మాటలు వీరికి తోడుగా వున్నను మనసు సహకరించడం లేదు. ఇస్లాం ఒంటరిగా మిగిలినది. ఇలాంటి పరిస్థితిలో నేను ఇస్లాంకు సహకరించాలని, తోడ్పడాలని అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు నన్ను అవతరింపజేసెను. అతడిట్లు చెప్పెను. ఇన్నా నహ్‌ను నజ్జల్‌నా జ్జిక్‌రా వ ఇన్నా లహూ లహాఫిజూన్ (అల్‌హజర్: 10) ఒకవేళ నేడు సహాయ, సహాకారములు అందిస్తూ, రక్షించుకోలేనిచో మరెప్పుడు రక్షించుకొను సమయము వచ్చును? బదర్ యుద్ధ సమయంలో ఏర్పడిన పరిస్థితిలే నేటి పదునాలుగవ శతాబ్దములో పునరావృత్తమవుచున్నాయి. ఈ విషయమునే అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. వ లఖద్ నసరకుముల్లాహు బిబద్‌రిన్ వ అన్తుమ్ అజిల్లతున్ (ఆలే ఇమ్రాన్: 124). వాస్తవానికి ఈ సూక్తిలో కూడ ఒక భవిష్యవాణి దాగి వున్నది. అనగా పదునాలుగవ శగాబ్దములో ఇస్లాం బలహీనపడినప్పుడు అల్లాహ్ ఈ వాగ్దానము మేరకు ఇస్లాంకు సహాయ సహాకారమందించును. కావున అతడు ఇస్లాంకు సహకరించినందుకు మీరెందుకు ఆశ్చర్యపడుతున్నారు ?"

తమను వ్యతిరేకిస్తూ విరోధులు చేసిన దూషణలను ప్రస్తావిస్తు ఇలా అన్నారు: " నాకు దజ్జాల్ (దుష్టుడు), అబద్ధీకుడని పేరు పెట్టినందుకు, నాపై నిందలు మోపినందుకు నాకుఎలాంటి బాధ లేదు. ఎందుకనగా గత ప్రవక్తలతో వ్యవహరించబడినట్లుగానే నాతో కూడ తప్పక వ్యవహరించబడును. తద్వారా నేను ఆయా ప్రాచీన పద్ధతిలో కొంత భాగము పొందగలను. వాస్తవానికి నేను వారి వలె కష్టములు, విపత్తులలో అధిక భాగము పొందలేదు. కాని మన ప్రియమైన నాయకులు హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ మార్గములో ఎదుర్కొనటు వంటి బాధలు, ఇబ్బందులు ఇతర సందేశహరుల జీవితములో మనకెక్కడా కనిపించవు. ఇస్లాం కొరకు వారు (స) ఎన్నో బాధలు, దుఃఖములను అనుభవించారు. వాటిని నేను కలముతో వ్రాయుటలో, నోటితో విడమర్చుటలో నిస్సహాయుడను. వారు ఎంత గొప్ప స్థాయి గల, గట్టి ధృధ సంకల్పము గల సందేశహరులో దీని ద్వారనే స్పష్టమగుతుంది. అల్లాహ్ తఆలా సహాయ సహాకారములు వారికి తోడుగా లేనిచో వారు ఈ బాధల పర్వతమును మోయుడం అసాధ్యమయ్యేది. మరో ప్రవక్త అయినచో వారు కూడ అచేతనులై పోయేవారు. ఏ ఇస్లాంను వారింతటి బాధలు, కష్టములను భరించి వ్యాపింపజేశారో దాని స్థితి నేడు ఎంత వరకు క్షీణించిందో నేనెలా చెప్పగలను?. " (లెఖ్చర్ లుధియాన, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 279-280).

ఇస్లాం పరిస్థితిని ముస్లిములు చాలా వరకు దిగజార్చినారు. ధర్మ పున రుద్దరణ కొరకు అవతరించిన సంస్కర్తను విశ్వసించుటకు సిద్ధముగా లేరు. మరో చోట వారిట్లు తెలిపిరి.

ఇస్లాంను సఫలము చేయు, ఇతర మతాలపై విజయము అందించు పద్ధతిని నేను నా రచనల ద్వారా ప్రవేశపెట్టాను. నా పత్రికలు అమెరికా, ఐరోపాకు చేరుతున్నాయి. అల్లాహ్ తఆలా ఆ జాతికి వివేకము ప్రసాదించెను. ఆ దైవామోదిత వివేకముతో వారు ఈ సత్యమును అర్థము చేసుకున్నారు. కాని ఒక ముస్లిం ఎదుట ఈ సత్యాన్ని ప్రవేశపెట్టగా అతడు కోపముతో ఊగిపోతాడు. అతని పరిస్థితి పిచ్చివాని వలె లేదా హత్యకు పూనుకున్న వ్యక్తి వలె మారుతుంది. వాస్తవానికి ప్రస్తుతం వీరు అహ్మదీయులతో అలాగే వ్యవహరిస్తున్నారు. కాని పవిత్ర ఖుర్ఆన్ బోధన ఇట్లు గలదు. ఇద్‌ఫ బిల్లతీ హియ అహ్‌సన్ (హామీమ్ సజ్దా: 35). అనగా ఉత్తమోత్తమ పద్ధతితో వ్యవహరించుము. శత్రువు అయినను మృదుత్వము, సత్ప్రవర్తనతో మిత్రునిగా మారునని ఈ బోధన అందించబడెను. తద్వారా అతడు ఈ విషయములను ఎంతో నిర్మలత్వము, ప్రశాంతంగా వినును. నేను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్తున్నాను నన్ను అతడే పంపినాడు. నేను మోసగాడిని, అసత్యుడను కాదని అతనికి బాగా తెలుసు. నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసిన తర్వాత, అతడు నన్ను బలపరుస్తు వ్యక్తపరచిన సంకేతములను దర్శించిన తర్వాత కూడ మీరు నన్ను మోసగాడని, అసత్యుడని ప్రకటించినచో ఒక మోసగాడు, అసత్యుడు ప్రతి రోజు అల్లాహ్ తఆలా పేరున అసత్యము, అబద్ధము చెప్పినను అల్లాహ్ తఆలా అతనికి సహాయ సహాకారములందించిన అసత్యుణ్ని మీరు ప్రవేశపెట్టగలరని నేను అల్లాహ్ తఆలా ప్రమాణముతో సవాలు విసురుతున్నాను. అల్లాహ్ తఆలా పేరున అసత్యము, అబద్ధము చెప్పినను అల్లాహ్ తఆలా అతనికి సహకరించిన మోసగాడిని చూపండి. నేడు అహ్మదియ్య సంస్థ ప్రపంచములో వ్యాపించిన విధానంను చూస్తే అల్లాహ్ తఆలా సహాయ సహాకారములు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు అందుతున్నాయని రుజువు కావడం లేదా?. అల్లాహ్ తఆలా అతణ్ణి నాశనము చేయవలసి వుండెను. అల్లాహ్ తఆలా ఇటువంటి మోసగాడిని నాశనము చేయవలసి వుండెను. కాని ఇక్కడ ఇందుకు భిన్నమైన పరిస్థితి గలదు. నేను అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి చెప్తున్నాను. నేను సత్యుడను, నన్ను అతడే పంపినాడు. కాని నన్ను మోసగాడు, అబద్ధీకుడని అంటారు. అయినను నా జాతి నాకు వ్యతిరేకముగా మోపిన ప్రతి వ్యాజ్యములో, ఆపదలో అల్లాహ్ తఆలా నాకు సహకరిస్తాడు. ఆయా వ్యాజ్యము నుండి నన్ను రక్షిస్తాడు. ఎంతటి సహాయము అందించెననగా దగ్గర, దూరములో వున్నటువంటి లక్షలాది ప్రజల హృదయాలలో నా పట్ల అభిమానము నాటుతున్నాడు. అప్పుడు కేవలం భారత దేశము వరకుండెను. కాని ఇప్పుడు ఐరోపాలో కూడ, అమెరికాలో కూడ, ఆఫ్రీకాలో కూడ, దక్షిణ అమెరికాలో కూడ, అల్ జజాయిర్‌లో, ఆస్ట్రేలియాలో, అరబ్ దేశములలో లక్షలాది ప్రజల హృదయాలలో నా అభిమానాన్ని నింపినాడు. అసత్యుడితో ఇలా వ్యవహరించబడడం ఆశ్చర్యము. ఇది నా సత్యమునకు సూచిక అని నేను భావిస్తున్నాను. ఇదే నా సత్య నిదర్శనము. ఒకడు అసత్యుడైనను, అతడు అల్లాహ్‌పై నింద మోపినను, అల్లాహ్ అతనికి ఇటువంటి సహాయ సహాకారములు అందించినట్లు, ఇంత సుదీర్ఘ కాలము వరకు జీవితము ప్రసాదించినట్లు, అతని ఆశయములను పూర్తి చేసినట్లు ఎవరైనా వున్నచో చూపించండి.

(లెఖ్చర్ లుధియానా, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 275-276)

మరల వారిట్లనిరి. "నేడు ఆకాశము నుండి అవతరిస్తున్న కాంతులు, శుభములను ముస్లిములు గౌరవించవలెను. సరియైన సమయములో అల్లాహ్ తఆలా వారికి సహాయమందించినందుకు, తన వాగ్దానము మేరకు ఈ ఆపద కాలములో వారికి తోడ్పడినందుకు వారు కృతజ్ఞతలు తెలుపవలెను. కాని వారు ఈ దైవ వరమును గౌరవించనిచో అల్లాహ్ తఆలా వారిని పట్టించుకోడు. అల్లాహ్ తన పనిని పూర్తి చేసి తీరును. కాని వీరిపై విచారము.

ఇతర మతములను అంతము చేసి ఇస్లాంకు విజయము, శక్తి ప్రసాదించుటకు అల్లాహ్ తఆలా సంకల్పించినాడని నేను పూర్తి నమ్మకముతో గట్టిగా ప్రకటిస్తున్నాను. ఈ దైవ సంకల్పమును ఎదురించు, నివారించు హస్తము, శక్తి నేడు ఎవరికి లేదు. అతడు కోరినది చేయగలడు. ఫహ్హాలున్ ల్లిమా యురీద్ (బురూజ్: 17) ముస్లిములారా! నా ద్వారా అల్లాహ్ తఆలా మీకు ఈ సందేశము అందించెను. నేను ఆ సందేశమును అందించాను. దానిని వినుట లేదా వినకపోవడం మీ ఇష్టము. హ్రజత్ ఈసా అలైహిస్సలాం మృతి చెందిన విషయము నిజమే. ఆవతరించవలసిన వాగ్దత్త మసీహ్‌ను నేనే అని అల్లాహ్ తఆలా ప్రమాణము చేస్తున్నాను. ఈసా మరణములోనే ఇస్లాం జీవితము గలదనే విషయము సత్యమైనది. " (లెఖ్చర్ లుధియానా, రుహాని ఖజాయిన్ 20, పుట 290).

మరల వారిట్లనిరి. " అవివేకులైన నా వ్యతిరేకులను అల్లాహ్ తఆలా ప్రతి రోజు వివిధ రకాల సంకేతములతో అవమానానికి గురి చేస్తున్నాడు. అల్లాహ్ తఆలా ఎలాగైతే ఇబ్రాహీమ్‌తో సంభాషించినాడో, తర్వాత ఇస్‌హాఖ్‌తో, ఇస్మాయీల్‌తో, యాఖూబ్‌తో, యూసుఫ్‌తో, మూసాతో, మసీహ్ ఇబ్నె మర్యమ్‌తో, అందరి తర్వాత మన సందేశహరులు హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అత్యంత ప్రకాశవంతమైన పవిత్ర దివ్యవాణిని అందించెనో అదే విధంగా నన్ను కూడ తన సంభాషణలతో సత్కరించెను. కాని ఈ సత్కారము నాకు హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడల్లో నడిచినందుకు లభించినది. నేను హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో జన్మించనిచో, వారి అనుయాయుడిని కానిచో ప్రపంచములోని పర్వతములకు సమానంగా నా కర్మలు వున్నను ఎన్నడు నేను ఈ దివ్యవాణి సత్కారము పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మదీయ ప్రవక్తుత్వము తప్ప మరో ప్రవక్తుత్వము లేదు. శాసనము తెచ్చే ప్రవక్త ఇక రాలేడు. కాని శాసనరహిత ప్రవక్త రావచ్చును. కాని అతడు మొదట ఈ సమాజలో జన్మించవలెను. ఇదే క్రమంలోనే నేను ఈ సమాజపు వ్యక్తిని, మరియు ప్రవక్తను కూడ. నా ప్రవక్తుత్వము అనగా దివ్యవాణి హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ఛాయ మాత్రమే. ఈ స్థాయి తప్ప నా ప్రవక్తుత్వమునకు ఎలాంటి స్థాయి లేదు. ముహమ్మదీయ ప్రవక్తుత్వమే నాపై అవతరించినది. నేను ఒక ఛాయను మాత్రమే, వారి సమాజ వ్యక్తిని అందుకే దీని వలన వారి గౌరవములో ఎలాంటి తగ్గుదల రాదు. (అనగా హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవములో ఎలాంటి తగ్గుదల రాదు.) నాతో జరిగే దైవ సంభాషణ నమ్మకమైనది. ఒక్క క్షణం కొరకు కూడ నేను ఇందులో సందేహపడినచో నేను అవిశ్వాసుడనై పోతాను, నా పరలోకము అంధకారమైపోవును. నాపై అవతరించిన వాణి నమ్మకమైనది, స్వచ్ఛమైనది. ఒకడు సూర్యుణ్ణి, దాని కాంతిని చూచిన తర్వాత ఇది సూర్యుడు, ఇది దాని కాంతి అని ఎవడు అనుమానించలేడు. ఇదే విధంగా నేను కూడ అల్లాహ్ తఆలా ద్వారా అందుతున్న ఈ సంభాషణను




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

అనుమానించలేను. దైవ గ్రంథమును విశ్వసించినట్లే నేను దీనిని విశ్వసిస్తాను. ” (తజల్లియాత్ ఇలాహి, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 411-412).

మరల వారిట్లనిరి. “అల్లాహ్ తఆలా నన్ను పంపిన ఉద్దేశములు ఇట్లు గలవు. అల్లాహ్ తఆలా అతని ప్రజల మధ్య ఏర్పడిన దూరమును తొలగించి ప్రేమ, స్వచ్ఛతతో కూడిన సంబంధమును మరల స్థాపింతును. సత్యమును వ్యక్తపరచి ధార్మిక యుద్ధములకు స్వస్తి పలికి శాంతికి పునాది వేయుదును. ప్రపంచములో కనుమరుగైన ధార్మిక సత్యములను మరల వారికి చూపించెదను. మనోవవాంచపు చీకట్లలో మునిగిపోయిన ఆధ్యాత్మికతను వెలికి తీసి చూపించెదను. మానవునిలో ప్రవేశించిన తరువాత వినయము, ప్రార్థనల ద్వారా బహిర్గతమయ్యే దైవ శక్తులను కేవలం మాటలతో కాక ఆచరణరూపంలో వాటి వివరములను ప్రస్తావింతును. అన్నిటికంటే ముఖ్యమైన విషయమేమనగా స్వచ్ఛమైన, ప్రకాశవంతమైన, అన్ని రకాల అన్యారాధనకు అతీతమైన, ప్రస్తుతం కనుమరుగైన దైవ ఏకత్వమును మరల జాతిలో శాశ్వత మొక్కగా నాటెదను. ఇదంతా నా శక్తితో కాక భూమ్యాకాశములకు యజమాని అయిన దేవుని శక్తులతో సంభవించును. అల్లాహ్ తఆలా తన స్వహస్తముతో నన్ను తీర్చిదిద్ది, తన దివ్యవాణితో నన్ను సత్కరించి, నా హృదయములో ఒక ఉత్సాహము పూరించి ఇటువంటి సంస్కరణలకు నన్ను నిలిపినట్లు ఒక వైపు నేను చూస్తున్నాను. మరో వైపు అతడు నా మాటలను వినుటకు మనుషులను సిద్ధము చేసినట్లు చూస్తున్నాను. ఎప్పటి నుండి అల్లాహ్ తఆలా నన్ను ప్రపంమచమునకు పంపినాడో అప్పటి నుండి ప్రపంచములో ఒక విప్లవము ఏర్పడినట్లు నేను చూస్తున్నాను. ఐరోపా, అమెరికాలో హజ్రత్ ఈసా ను దేవునిగా భావించే, అభిమానించే వారిలోని పరిశోధకులు ఇప్పుడు స్వయంగా ఈ విశ్వాసమును వీడుతున్నట్లు నేను చూస్తున్నాను. ఈ విశ్వాసమును తిరస్కరించే అనేక మంది ఇప్పుడు ముందుకు వచ్చారు. తాత ముత్తాతల కాలము నుండి విగ్రహాలు, దేవతలను అభిమానిస్తున్న చాలా మంది విగ్రహాలలో ఏమి లేదని ఇప్పుడు గ్రహిస్తున్నారు. ఇప్పటికి వారికి ఆధ్యాత్మికత తెలియకున్నను, కొన్ని పదాలనే ఆచారముగా పట్టుకొన్నను వారు అర్థరహితమైన వేలాది ఆచరాములు, దురాచారములను, అన్యారాధన విషయములను విడిచిపెట్టినారనుటలో సందేహము లేదు. దైవ ఏకత్వ ద్వారము దగ్గర నిలిచి వున్నారు. కొంత కాలము తర్వాత అల్లాహ్ తఆలా కరుణించి వారిలోని చాలా మందిని తమ ప్రత్యేక హస్తముతో నెట్టి సంపూర్ణ, ప్రేమ, పూర్తి భక్తి, పరిపూర్ణ విజ్ఞానముతో కూడిన నిజమైన, స్వచ్ఛమైన దైవ ఏకత్వ గృహములో వారిని చేర్చునని నేను ఆశిస్తున్నాను. నా ఈ ఆశయము కేవలము ఊహజనితమైనది కాదు. అల్లాహ్ తఆలా తన పవిత్ర వాణి ద్వారా నాకీ శుభవార్త అందించెను. త్వరగా వివిధ జాతులను ఒక జాతిగా మార్చుటకు, శాంతి, సంధి ఏర్పాటు చేయుటకు అల్లాహ్ తఆలా ఈ దేశములో ఈ యజ్ఞానికి నిశ్చయించెను. ఈ విభిన్న జాతులన్ని ఏదో ఒక రోజు ఒక్క జాతిగా మారునని ప్రతి ఒక్కరికి సువాసన వస్తున్నది.”

(లెక్చర్ లాహోర్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 180-181).

ప్రపంచములో నివసిస్తున్న ప్రజలందరు ప్రత్యేకంగా ముస్లిములు ఈ యదార్థమును అర్థము చేసుకొందురు గాక! వారి ప్రకటనను అర్థము చేసుకొందురు గాక! త్వరగా ఈ మసీహ్, మహ్దీ బైఅత్ చేయుదురు గాక! ఎందుకనగా అల్లాహ్ తఆలా వారిని ఇస్లాం పునర్నిర్మాణము కొరకు ప్రపంచమునకు పంపెను. తమ బైఅత్ హక్కును చెల్లించు అనుగ్రహము మనకు సైతం ప్రసాదించు గాక!

పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు, అల్‌జజాయిర్‌లో ఉన్నటు వంటి అహ్మదీయుల కొరకు కూడ ప్రార్థనలు చేయాలని నేను మరల చెప్పదలిచాను. అక్కడ మరల పరిస్థితులు దిగజారిపోతున్నాయి. లేదా ఒక్కసారి తక్కువ మరొక్క సారి ఎక్కువ అవుతుంటాయి. పూర్తి శాంతి భద్రతలు ఏర్పడినవని మనము చెప్పలేము. పాకిస్తాన్‌లో కూడ ప్రతి రోజు ఏదో ఒక్క దుర్ఘటన జరగుతూనే వుంటుంది. ఇదే విధంగా అల్ జజాయిర్‌లో కూడ ప్రభుత్వ అధికారులకు సదుద్దేశము లేదని అనిపిస్తుంది. మరల వ్యాజ్యములు తెరవదలిచారు. పాకిస్తాన్‌లో కూడ, అల్ జజాయిర్‌లో కూడ, ప్రపంచములోని అన్ని దేశాలలో అనగా అహ్మదీయులు నివసిస్తున్నా ఏ ప్రాంతములోనైన ఏదైనా బాధలో వున్నచో అల్లాహ్ తఆలా ప్రతి అహ్మదీయుడికి తన రక్షణ కల్పించుగాక! కాని దీనికి తోడుగా అహ్మదీయులు కూడ గతము కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లవలెను. తమ ప్రార్థనల హక్కులను చెల్లింతురు గాక! దేవుని దాసుల హక్కులను కూడ చెల్లింతురు గాక! తమ స్థితులను మెరుగుపరచు కొనువారగుదురు గాక! అల్లాహ్ తఆలాతో తమ సంబంధమును నెలకొల్పుకొందురు గాక! ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

---ఖుత్బా సానియా -----

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యాకాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

నిష్టాపరత పద్ధతులను అవలంభించవలెను. ఎందుకనగా నిష్టాపరతను మాత్రమే శాసనపు సారాంశమని చెప్పవచ్చును. శాసనమును క్లుప్తంగా చెప్పదలచినచో శాసనపు మూలాంశము నిష్టాపరత మాత్రమే అగును. నిష్టాపరత ఎన్నో దశలు, స్థాయిలలో వున్నది. కాని సత్యాన్వేషకుడై ఆరంభ దశలను, అంచెలను స్థిరత్వము, వినయముతో దాటినచో అతడు ఈ నిబద్ధత, సత్యాన్వేషణ వలన గొప్ప స్థాయిల వరకు చేరును. అల్లాహ్ తఆలా ఇట్లు ఉపదేశించెను. **ఇన్నమా యతఖబ్బలుల్లాహు మినల్ ముత్తఖీన్**. అనగా అల్లాహ్ తఆలా నిష్టాపరుల దుఆలను ఆమోదిస్తాడు. **ఇన్నమా యతఖబ్బలుల్లాహు మినల్ ముత్తఖీన్**. ఒక రకంగా ఇది అతని వాగ్దానము. ఈ వాగ్దానములో వెనుకంజ వేయరాదు. అతడిట్లు తెలిపెను. **ఇన్నల్లాహ లా యుఖ్లిఫుల్ మీఆద్.** అనగా అల్లాహ్ తఆలా వాగ్దాన భంగమునకు పాల్పడడు. దుఆ ఆమోదము కొరకు నిష్టాపరత ఒక అనివార్యమైన నిబంధన అయినది. అనగా ఈ నియమమును విడదీయరాదు, విస్మరించరాదు. కావున నిర్లక్ష్యము, దుర్మార్గమునకు పాల్పడుతున్నప్పుడు దుఆ ఆమోదము పొందునని ఆశించు ఒక వ్యక్తి అవివేకుడు, మూర్ఖుడు కాదా? కనుక మన సంస్థ సభ్యులకు ఆవశ్యకమైన విషయమమేనగా దుఆ ఆమోదపు ఆనందము, అభిరుచి పొందుటకు, అధిక విశ్వాసములో భాగస్వామి అగుటకు వారిలోని ప్రతి ఒక్కరు ధర్మబద్ధత మార్గములను అనుసరించవలెను. నన్ను కూడ విశ్వసించవలెనని అల్లాహ్ తఆలా సూచించెను. ఇలాగే విశ్వాసము పెరుగును. అనంతరం నాలుగు రకాల దయను ప్రస్తావిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. రెండు రకాల దయ గలదు. ఒక దానిని రహ్మానియ్యత్ మరొక దానిని రహీమియ్యత్ అని నామకరణం చేయబడెను. రహ్మానియ్యత్ ఎటువంటి శుభమనగా అది మన జన్మించక ముందే, మనము ఉనికిలోకి రాక ముందే ప్రారంభమైనది. ఉ దా॥ అల్లాహ్ తఆలా తన శాశ్వత జ్ఞానముతో మొత్తం మనకు ఉపయోగపడే, పనికి వచ్చే విధంగా భూమి, ఆకాశముతో పాటు భూమ్యాకాశములోని వస్తువులను పుట్టించెను. ఈ వస్తువులన్నిటితో అధికంగా మానవుడే లబ్ది పొందుతాడు. గొర్రెలు, మేకలతో పాటు ఇతర పశువులన్ని కూడ వాస్తవానికి మానవునికి ఉప యోగపడవే జీవరాశులే. అలాంటప్పుడు అవి లబ్ది పొందుతాయా? ఇవన్ని మానవుని ప్రయోజనము కొరకు పుట్టించబడినవి. కావున అవి ఎలా లబ్ది పొందగలవు. మానవుడు శారీరకంగా ఎంతటి రుచికరమైన, అద్భుత ఆహారిము భుజిస్తాడో చూడండి! గొప్ప స్థాయి గల మాంసము మానవుని కొరకే కాగా ముక్కలు, ఎముకలు కుక్కల కొరకు కేటాయించబడెను. శరీరకంగా మానవునికి లభిస్తున్న ఆనందములు, అభిరుచులలో పశువులు కూడ భాగస్వాములైనను కాని మానవునికి గొప్ప స్థాయిలో లభిస్తున్నవి. ఆధ్యాత్మిక అభిరుచులలో పశువులు భాగస్వాములే కావు. ఆధ్యాత్మిక ఆనందములు మానవునికే సొంతం. వాటిలో పశువులు పాల్గొననే లేవు. కనుక ఈ రెండు రకాల దయ గలదు. ఒకటి మనము జిన్మించక ముందే ముందస్తుగానే అనగా గతంలోనే సిద్ధము చేసి పెట్టబడిన వస్తువులు. పంచ భూతాలు మొదలగు వస్తువులను పుట్టించెను. అవి మన సేవలో నిమగ్నమై వున్నవి. ఇవి మన ఉనికి, దుఆ కంటే పూర్వమే ఏర్పడినవి. అనగా అవి రహ్మానియ్యత్ వలన పుట్టించబడినవి. ఈ వస్తువులన్నియు అల్లాహ్ తఆలా రహ్మానియ్యత్ వలన పుట్టినవి. రెండవ రకమైన దయ రహీమియ్యత్. అనగా మనము దుఆ చేసినప్పుడు అల్లాహ్ తఆలా ప్రసాదిస్తాడు.

---

**సద్కతుల్ ఫితర్ చెల్లింపులు:**

అల్ హందులిల్లాహ్, శుభప్రదమైన రమజాన్ మాసం ఏప్రిల్ రెండవ వారం నుండి ప్రారంభమైనది. ఇస్లాంలో ఫిత్రాన చెల్లించుటకు ఒక ప్రామాణికం గలదు. అదేమనగా ఒక సాఅ అనగా 2 కిలోల 750 గ్రాముల ధాన్యము. కావున జమాఅత్ సభ్యులు ఈ ప్రామాణికమును అనుసరించి రమజాన్ మాసపు మొదటి లేదా రెండవ దశకంలో సద్కతుల్ ఫితర్ చెల్లించుటకు ప్రయత్నించగలరు.

భారతదేశంలో ఉన్నటు వంటి వివిధ రాష్ట్రాలలో గోదుమలు, భియ్యం రేట్లు ఒక్కొక్క చోట ఒక్కొక్క విధముగా ఉన్నందున ప్రాంతీయ ధరలకు అనుగుణముగా ఫిత్రానా ను చెల్లించగలరు. ఆంధ్రా మరియు తెలంగాణ ప్రజలకు ఈ సంవత్సరం సద్కతుల్ ఫితర్ ఒక్కొక్కరికి 80/-గా నిర్ణయించడం జరిగింది. కావున జమాఅత్ సభ్యులందరు తప్పకుండా చెల్లించగలరు.

మీ మీ ప్రాంతములో పేదవారు, నిస్సహాయులు ఉన్నచో వసూలు చేసిన సద్కతుల్ ఫితర్ నుండి 90% వరకు ప్రాంతీయ మజ్లిస్ ఆమిలా నిర్ణయం మేరకు వారి కొరకు ఖర్చు చేయవచ్చును. మిగిలిన 10% నగదును తప్పకుండా మర్కజ్‌కు పంపించగలరు.

ఫిత్రానా నగదును మస్జిద్ మరమతుల కొరకు ఖర్చు చేయుటకు ఎట్టి పరిస్థితులలో అనుమతి ఉండదు.

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

# జుమా ప్రసంగము

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు. నా సమాజికులలో నుండి నా సమాజంపై అందరి కంటే ఎక్కువ దయ చూపువారు అబూబకర్ రజి, అల్లాహ్ ధర్మము విషయంలో అందరి కంటే కఠినముగా తూచతప్పక పాటించువారు ఉమర్ రజి, వారందరిలో నిజమైన భిడియమును కల్గియున్నవారు ఉస్మాన్ రజి.

దైవదూతలు  భిడియ పడునట్టి వ్యక్తిని చూసి నేను భిడయ పడకూడదా?. ఎవరి అరచేతిలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలు ఉన్నవో ఆ దేవుని ప్రమాణం! దైవదూతలు ఏ విధముగా అల్లాహ్ మరియు అతని ప్రవక్తలను చూసి భిడియ పడుతారో నిశ్చయముగా ఆ విధముగానే ఉస్మాన్ రజిను చూసి భిడియ పడుతారు.

హ్రజత్ ఉస్మాన్ రజి రాత్రివేళలో వుజూ కొరకు స్వయంగా ఏర్పాట్లు చేసుకునేవారు. దానిని చూసి ప్రజలు వారితో మీరు ఏ సేవకుడినైన ఆదేశించినచో వారే తగిన ఏర్పాట్లు చేస్తారు కదా? అని విన్నవించుకోగా, అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి అలా కాదు, రాత్రి సమయం వారి స్వంతం, ఆ సమయంలో వారు విశ్రాంతి తీసుకుంటారు అని సమాధానం ఇచ్చారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా ఇంటికి వచ్చారు. ఇంట్లో మాంసాన్ని చూసి దీనిని ఎవరు పంపించారు? అని ప్రశ్నించారు. అందుకు నేను హ్రజత్ ఉస్మాన్ రజి పంపించారని సమాధానం ఇచ్చాను. మరల వారిట్లు తెలిపారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు చేతులను పైకి ఎత్తి హ్రజత్ ఉస్మాన్ రజి కోసం దుఆ చేస్తుండగా నేను చూశాను.

హ్రజత్ ఆయిషా రజి ఇలా వివరించారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు హ్రజత్ ఉస్మాన్ రజిను మా  ఇంట్లోనే ఒక తీవ్ర ఎండకాలపు రాత్రి చూశాను. ఆ సమయంలో జిబ్రాయిల్ అలైహిస్సలాం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు దైవవాణిని అందిస్తున్నాడు. హుజూర్ (స) పై దైవవాణి అవతరిస్తున్న సమయంలో హుజూర్ (స)కు చాలా భారముగా ఉంటుంది.హ్రజత్ ఉస్మాన్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు కూర్చొని దైవవాణిని లిఖిస్తున్నారు. ఓ ఉస్మాన్ ! వ్రాస్తూపొమ్ము అని హుజూర్ (స) ఆదేశిస్తూనే ఉన్నారు.

మొత్తానికి యురోపియన్ రచయితలు కూడ " ఖుర్ఆన్ బాహ్యమైన రక్షణ విషయంను చూసినచో అందులో ఎలాంటి అనుమానానికి చోటు లేదు. ఒక విధముగా చెప్పాలంటే ఖుర్ఆన్‌లో ఉన్నటు వంటి ఒక్కొక్క అక్షరం, ఒక్కొక్క పదం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల ముందు చదివి వినిపించినవే అని ఖచ్చితముగా చెప్పగలము. " అని అంగీకరించారు.

హ్రజత్ ఉస్మాన్ జారీ చేసిన ఆ ఆదేశం వలనే సున్నీ వర్గీయులను వ్యతిరేకించే షియా వర్గీయులు ప్రస్తుత ఖుర్ఆన్‌ను ఉస్మాన్ సంకలనం అని అంటారు, కాని వాస్తవానికి వారి ఆరోపణ సరైనది కాదు.

పాకిస్తాన్ కొరకు, అల్‌జజాయిర్ అహ్మదీయుల కొరకు కూడ, ప్రపంచములోని ఎక్కడెక్కడ అహ్మదీయులు ఇబ్బందులలో వున్నారో వారి కొరకు దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారి కష్టములను దూరము చేయుగాక! అల్లాహ్ తఆలా అహ్మదీయులందరికి ఈ కష్టముల నుండి స్వతంత్రత కల్పించుగాక!

జుమా నమాజ్ తర్వాత నేను ఒక వెబ్‌సైట్‌ను కూడ ప్రారంభింతును. అది చైనా డెస్క్ వెబ్‌సైట్. కేంద్ర ఐ.టి. టీమ్ సహాయముతో ఈ వెబ్ సైట్ తయారు చేయబడినది. దీని ద్వారా చైనా భాషలో ఇస్లాం, అహ్మదియ్యత్ గురించి వివరంగా విషయములు తెలియును. ఈ వెబ్‌సైట్‌ను జమాఅత్ ముఖ్యమైన వెబ్‌సైట్ అల్‌ఇస్లాం ద్వారా మరియు విడిగా కూడ దర్శించవచ్చును.

చివరిలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు గౌ॥ ముహమ్మద్ యూనుస్ ఖాలిద్ మురబ్బి జమాఅత్, గౌ॥ డాక్టర్ నిజాముద్దీన్ బిదన్ ఆయూరికోస్ట్,నసీర్ అహ్మద్ జఫర్ గారి భార్య సల్మా బేగం,  అబ్దుల్ బాఖీ అష్రఫ్ చైర్మన్ అష్షిర్కతుల్ ఇస్లామీయహ్ యు.కె, అబ్దుర్రహ్మాన్ హుసేన్ ముహమ్మద్ ఖైర్ ఆఫ్ సూడాన్ గార్ల విశిష్టతలను ప్రస్తావించి వారి జనాజ నమాజ్‌ను చదువిస్తానని ప్రకటన చేశారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 02 ఏప్రిల్  2021, (02 షహాదత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా కంటే ముందు హ్రజత్ ఉస్మాన్ రజి ప్రస్తావన కొనసాగుచుండెను. నేడు కూడ వారి ప్రస్తావన కొనసాగుతుంది. హ్రజత్ ఉస్మాన్ రజికు భిడియం, సిగ్గు అధికముగా ఉండేవి. ఈ విషయమై ఒక కథనము కూడ గలదు. హ్రజత్ అనస్ బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు. నా సమాజికులలో నుండి నా సమాజంపై అందరి కంటే ఎక్కువ దయ చూపువారు అబూబకర్ రజి, అల్లాహ్ ధర్మము విషయంలో అందరి కంటే కఠినముగా తూచతప్పక పాటించువారు ఉమర్ రజి, వారందరిలో నిజమైన భిడియమును కల్గియున్నవారు ఉస్మాన్ రజి. వారందరిలో ఉత్తమమైన తీర్మాణం చేయువారు అలీ బిన్ అబూ తాలిబ్ రజి. వారందరిలో అల్లాహ్ తాలా గ్రంథము ఖుర్ఆన్ అవగాహన కల్గినవారు ఉబై బిన్ కఅబ్ రజి, వారందరిలో అందరి కన్న ఎక్కువ హలాల్ మరియు హరామ్‌ను గూర్చి అవగాన కల్గినవారు ముఆజ్ బిన్ జబల్ రజి, వారందరిలో విధి విధానాల పట్ల అధిక అవగాహన కల్గినవారు జైద్ బిన్ సాబిత్ రజి. జాగ్రత్తగా వినండి! ప్రతి సమాజానికి ఒక న్యాసుడు ఉంటాడు. ఈ సమాజంలో ఉన్నటు వంటి న్యాసుడు అబూ ఉబైదహ్ బిన్ జర్రహ్ రజి. (సునన్ ఇబ్నే మాజా, ఇఫ్తతహోల్  కుతుబ్, బాబ్ ఫజాయిలు జైద్ బిన్ సాబిత్, హదీస్ 154).

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నా సమాజంపై అధికముగా దయ చూపువారు అబూబకర్ రజి. అల్లాహ్ తాలా ఆదేశాలను అత్యంత పటిష్టముగా ఆచరించువారు, అమలు పర్చువారు ఉమర్ రజి, అందరికంటే ఎక్కువ భిడియస్తులు ఉస్మాన్ రజి. (సునన్ తిర్మిజి, అబువాబుల్  మనాకిబ్ బాబ్ మనాకిబ్ ముఆజ్ బిన్ జబల్ , హదీస్ 3790).

హ్రజత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి ఇలా ఉల్లేఖించారు: నేను ఎన్నడు అలసత్వం వహించలేదు. నేను ఏనాడు ఎలాంటి ఆకాంక్షను ఆశించలేదు. (సునన్ ఇబ్నే మాజా, కితాబుత్తహారత్ వ సుననుహా బాబ్ కరాహతు మస్స జికర్ బిల్ యమీని వల్ ఇస్తంజాబా బిల్ యమీన్ హదీస్  సంఖ్య 311) అనగా ఖిలాఫత్ విషయంలో గాని లేదా మరేదైన పదవి విషయంలో గాని లేదా తప్పుడు కోరికలు కోరలేదు.

హ్రజత్ ఆయిషా రజి హ్రజత్ ఉస్మాన్ రజి భిడియంను గూర్చి  ఈ విధముగా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మోకాళ్ల వరకు లుంగీని పైకి కట్టుకొన్న స్థితిలోనే నా ఇంట్లో పడుకున్నారు. అంతలో హ్రజత్ అబూబకర్ రజి లోనికి రావడానికి అనుమతిని కోరగా హుజూర్ (స) ఆ స్థితిలోనే అనుమతినిచ్చారు. అలా వారు మట్లాడుకొనుచుండగానే హ్రజత్ ఉమర్ రజి అనుమతిని కోరగా, హుజూర్ (స) ఆ స్థితిలోనే అనుమతినిచ్చారు. అలా వారు మరల మాట్లాడుకొను చుండగానే హ్రజత్ ఉస్మాన్ రజి అనుమతిని కోరారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేచి కూర్చొని తమ లుంగీని క్రిందికి సరిచేసుకున్నారు. కథకుడు ముహమ్మద్ మరల ఇలా తెలిపారు. ఇలా ఒకే రోజు ఒక సందర్భములో జరిగినవని నేను చెప్పడం లేదు, బహుశా వివిధ సందర్భాలలో జరిగి ఉండవచ్చును. ఉస్మాన్ రజి వచ్చారు, మాట్లాడినారు, ఆ తరువాత వెళ్ళిపోయారు. అలా హ్రజత్ ఉస్మాన్ రజి వెళ్ళిపోయిన తరువాత హ్రజత్ ఆయిషా రజి హుజూర్ (స)తో ఇలా విన్నవించుకున్నారు. అబూబకర్ రజి వచ్చినప్పుడు వారి రాకవలన మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు, అదే విధముగా హ్రజత్ ఉమర్ రజి వచ్చినప్పుడు వారి రాక వలన మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు. కాని హ్రజత్ ఉస్మాన్ రజి రాగానే మీరు లేచి కూర్చున్నారు, ఆపై మీ లుంగీని సర్దుకున్నారు ఎందుకు?. అందుకు హుజూర్ (స) ఇలా సమాధానం ఇచ్చారు. దైవదూతలు  భిడియ పడునట్టి వ్యక్తిని చూసి నేను భిడయ పడకూడదా?. ఎవరి అరచేతిలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలు ఉన్నవో ఆ దేవుని ప్రమాణం! దైవదూతలు ఏ విధముగా అల్లాహ్ మరియు అతని ప్రవక్తలను చూసి భిడియ పడుతారో నిశ్చయముగా ఆ విధముగానే ఉస్మాన్ రజిను చూసి భిడియ పడుతారు. ఒకవేళ ఉస్మాన్ రజి నా వద్దకు వచ్చినచో తిరిగి వెళ్ళిపోయేంత వరకు వారు రజి తమ తలను ఎత్తి చూసేవారు కాదు. అనగా పై పై చూపులు చూసేవారు కాదు.  అనవసరమైన విషయాలు మాట్లాడే వారు అంతకన్న కాదు. అంతగా సిగ్గుపడేవారు. (సహి ముస్లిం కితాబుల్  ఫజాయిలుస్సహాబ రజియల్లాహు అన్‌హుం బాబ్ మిన్ ఫజాయిలు ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహు అన్‌హు కథణము 6209). (మజ్మఅ జవాయిద్ సంపుటి 9, పుట 59-60, కితాబుల్ మనాకిబ్ బాబ్  ఫి హయాహు హదీస్  సంఖ్య 14504, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్  2001).

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు అల్లాహ్ తాలా యొక్క విశిష్ట లక్షణమైన ఉదారతను గూర్చి తెల్పుచూ ఆ సందర్భములోనే హ్రజత్ ఉస్మాన్ రజికు చెందిన ఒక విషయాన్ని ఇలా తెల్పినారు. అల్లాహ్ తాలా ఉదారత స్వభావం గలవాడు. మరల ఇలా తెలిపారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు చెందిన

ఒక ఘటన ద్వారా ఉదారత స్వభావం గల వ్యక్తి పట్ల భిడియంను ప్రదర్శించ వచ్చునని తెలుస్తుంది. ఏ వ్యక్తిలోనైతే ఉదారత స్వభావం ఉండునో అతనిని పట్ల భిడియంను ప్రదర్శించ వచ్చును. హదీస్‌లలో ఇలా గలదు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంట్లో పడుకొని ఉన్నారు. ఆ సమయంలో హుజూర్ (స) తమ మోకాళ్ళ వరకు లుంగి మడచి పైకి కట్టుకున్నారు. అంతలో హజ్రత్ అబూబకర్ రజి వచ్చారు, ముచ్చటిస్తూ కూర్చున్నారు, హజ్రత్ ఉమర్ రజి వచ్చారు, ముచ్చటిస్తూ కూర్చున్నారు. కాని హుజూర్ (స) ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు. అలా కొంత సమయం కాగానే హజ్రత్ ఉస్మాన్ రజి తలుపు తట్టారు. వెంటనే హుజూర్ (స) లేచి కూర్చున్నారు, ఆపై తమ లుంగిని క్రిందికి వదిలి పాదాల వరకు కప్పుకున్నారు. ఆపై "ఉస్మాన్ రజి చాలా భిడియస్తుడు, వారికి ఇలా కాళ్ళు కనబడినచో చాలా సిగ్గుపడుదురు" అని అన్నారు. హదీస్ పదాలు ఈ విధముగా గలవు, (ఇంతకు ముందుకూడ వినిపించడం జరిగింది.) హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లో పడుకొని ఉన్నారు. ఆ సమయంలో హుజూర్ (స) మోకాళ్ళ వరకు లుంగిని పైకి కట్టుకున్నారు. ఆ స్థితిలో ఉండగానే అబూబకర్ రజి లోనికి రావడానికి అనుమతి కోరగా హుజూర్ (స) అనుమతించారు. కాని పడుకోనే ఉన్నారు. ఇరువురు మాట్లాడు కోసాగారు. కొద్ది సేపటి తరువాత ఉమర్ రజి వచ్చి అనుమతి కోరగా హుజూర్ (స) అలా పడుకోని ఉండే వారికి అనుమతి నిచ్చారు. మరి కొద్ది సేపటి తరువాత ఉస్మాన్ రజి రాగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేచి నిలబడి, తమ లుంగిని సరి చేసుకున్నారు. ఆపై వారిని లోనికి అనుమతించారు. వారందరు తిరిగి వెళ్ళిపోయిన తరువాత హజ్రత్ ఆయిషా రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇలా ప్రశ్నించారు. ఓ దైవ ప్రవక్త! అబూబకర్ రజి మరియు ఉమర్ రజిలు వచ్చినప్పుడు మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు, ఎలా పడుకొని ఉన్నారో ఆ విధముగానే పడుకొని ఉన్నారు. కాని ఉస్మాన్ రజిరాగానే మీరు లేచి కూర్చున్నారు, దుస్తువులను సరిచేసుకున్నారు ఎందుకు?. అందుకు హుజూర్ (స) ఓ ఆయిషా! దైవదూతలు భిడియంను ప్రదర్శించు వ్యక్తి పట్ల నేను భిడియంను ప్రదర్శించకూడదా! అని సమాధానం ఇచ్చారు.

చూడండి!. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉస్మాన్ రజికు ఉన్నటు వంటి భిడియాన్ని గౌరవించారు. వారు ప్రజలను చూసి సిగ్గుపడేవారు. అనగా హజ్రత్ ఉస్మాన్‌రజి ప్రజలను చూసి సిగ్గుపడేవారు, అందుకే వారిని చూసి హుజూర్ (స) సిగ్గుపడ్డారు. ఈ ఘటనను తెల్పిన తరువాత మరల వారు ఇలా అన్నారు. అల్లాహ్ యొక్క ఉదారతను చూసిన తరువాత ప్రజలు పాపాల నుండి దూరముగా ఉండాలి. సిగ్గుపడు తుండాలి, దేవుని ఆదేశాలను పాటిస్తుండాలి. అంతేగాని దేవుడు ఉదారత స్వభావం గలవాడు, కావున మనపై కూడ ఉదారతను చూపును, మన తప్పులను క్షమించు వేయును, పాపాత్ములమైనను క్షమించును అని తప్పు చేయు విషయంలో తెగింపు కలుగకూడదు. మరల వారిలా తెలిపారు: ఒకవేళ దేవుడు ఉదారత కల్గినవాడే అయినను, దాసులు అతని విషయంలో సిగ్గుతో వ్యవహరించవలెను, పాపములు చేయకుండా ఉండుటకు ప్రయత్నించవలెను. (తఫ్సీరే కబీర్, సంపుటి 8, పుట 259).

భోజనము మరియు సాధారణ జీవితంను గూర్చి ఒక కథనము ఇలా గలదు. అబ్దుల్లాహ్ రోమి ఇలా తెల్పినారు. హజ్రత్ ఉస్మాన్ రజి రాత్రివేళలో వుజూ కొరకు స్వయంగా ఏర్పాట్లు చేసుకునేవారు. దానిని చూసి ప్రజలు వారితో మీరు ఏ సేవకుడినైన ఆదేశించినచో వారే తగిన ఏర్పాట్లు చేస్తారు కదా? అని విన్నవించుకోగా, అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి అలా కాదు, రాత్రి సమయం వారి స్వంతం, ఆ సమయంలో వారు విశ్రాంతి తీసుకుంటారు అని సమాధానం ఇచ్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 33, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహ్యా అత్తరాసుల్ అరబి, బెహ్‌రూత్ 1996). అనగా సేవలు చేయు సేవకులకు రాత్రి వేళ నిద్రించుటకు తగిన ఏర్పాట్లు చేయవలెను.

అల్కమా బిన్ వఖాస్ ఇలా తెల్పినారు: హజ్రత్ ఉమర్ బిన్ ఆస్ రజి హజ్రత్ ఉస్మాన్‌రజి తో ఇలా విన్నవించు కున్నారు, ఆ సమయంలో వారు మెంబర్‌పై ఉన్నారు. ఓ ఉస్మాన్! మీరు ఈ సమాజాన్ని ఒక పెద్ద సమస్యలో పడవేసినారు. అందుకు ఉస్మాన్ రజి ప్రసంగించారు, కొన్ని విషయాలను తెలియపరిచారు, కొన్ని హెచ్చరికలు చేశారు సమాజానికి. మీరు ప్రాయశ్చిత్తం చేసుకోండి, వారు కూడ మీతో పాటు ప్రాయశ్చిత్తం చేసుకుంటారు. అల్లాహ్ తాలా భయాన్ని చాలా గుర్తుచేశారు. అందుకు ఒక అనుచరుడు వారితో కొన్ని విషయాలను చర్చించారు. అందుకు వెంటనే వారు ఖిబ్లాహ్ దిశకు తిరిగి, తమ రెండు చేతులను ఎత్తి **అల్లాహుమ్మ ఇన్ని అస్తఘ్‌ఫిరుకా వ అతూబు ఇలైక.** ఓ అల్లాహ్! నిశ్చయముగా నేను నీ నుండి క్షమాపణలను కోరుకుంటున్నాను. నీ సన్నిధిలో మోకరిల్లుతాను అని దుఆ చేశారు. ఆ సమయంలో అక్కడ ఉన్నటు వంటి ఇతరులు కూడ తమ చేతులను పైకి ఎత్తి దుఆలు యాచించారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 39, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్. దారుల్ అహ్యా అత్తారాసుల్ అరబి బెహ్‌రూత్ 1996). ఉస్మాన్‌రజికు అల్లాహ్ తాలా పట్ల ఉన్నటు వంటి భయభక్తులు, విధేయత స్థానాల దృశ్యాలు ఇవి. వెంటనే దుఆల కొరకు చేతులు ఎత్తారు కాని, వాదోపవాదనలు చేయలేదు. తమ కోసం దుఆ చేశారు, సమాజం కోసం దుఆ చేశారు.

అదే విధముగా వారి ఔదార్యం, దాతృత్యం మరియు దైవ మార్గంలో ఖర్చు చేయు విధానంలను గూర్చి తెల్పు కథనము ఒకటి గలదు. హజ్రత్ ఉస్మాన్ రజి స్వయముగా తెల్పుచున్నారు. నేను 10 వస్తువులను అల్లాహ్ తాలా వద్ద దాచిపెట్టు కున్నాను. ఇస్లాంను స్వీకరించిన మొదటి 10 మందిలో నేను నాలుగవ వ్యక్తిని, నేను ఏనాడు అశ్లీల పాటలు వినలేదు, ఏనాడు అబద్ధము ఆడలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసిన రోజు నుండి నేటి వరకు నా మర్మాంగాలను కుడి చేతితో ముట్టుకోలేదు. ఇస్లాంను స్వీకరించిన తరువాత ప్రతి శుక్రవారం ఒక బానిసకు స్వతంత్రమును కల్పించేవాడిని. కొన్ని శుక్రవారాలలో స్వతంత్రము కల్పించుటకు బానిస దొరికేవాడు కాదు. అలాంటి సమయాలలో శుక్రవారం కాకుండా ఇతర రోజులలో బానిసకు స్వతంత్రము కల్పించేవాడిని. అంతేగాకుండా నేను మూర్ఖత్వపు కాలంలోగాని, ఇస్లాం తరువాత గాని ఎన్నడు వ్యభిచారము చేయలేదు. (మజ్మూఅల్ జవాహిద్, సంపుటి 9, పుట 65, కితాబుల్ మనాకిబ్ బాబ్ ఫీమా కాన ఫీహి మినల్ ఖైరి హదీస్ సంఖ్య 14525, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

హజ్రత్ ఉస్మాన్ రజి స్వతంత్రము కల్పించిన ఒక బానిస అబూ సయీద్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉస్మాన్ రజి తమ ఇంట్లో కట్టడి చేయబడిన రోజులలో కూడ వారు 20 మంది బానిసలకు స్వతంత్రమును కల్పించారు. (ఉసదుల్ ఘాబా, ఫి మాఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్ సంపుటి 3, పుట 489, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ , దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా తెల్పినారు: మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఒక యుద్ధంలో పాల్గొన్నాము. ఆ సమయంలో ముసల్మానులు చాలా ఆకలి బాధతో అలమటించి పోయారు. ఆ సమయంలో నేను ముసల్మానుల ముఖములో ఆందోళనను, దాంబికుల ముఖములో ఆనందమును చూశాను. ముసల్మానుల దుస్థితిని చూసి " దేవుని ప్రమాణం! సూర్యుడు అస్తమించడానికి ముందే అల్లాహ్ తాలా మన కొరకు ఆహార సామాగ్రిని ఏర్పాటు చేయును " అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజికు ఈ విషయం తెలియగానే వారు రజి "అల్లాహ్ మరియు అతని ప్రవక్త నిశ్చయముగా సత్యము పలుకుతారు " అని తెల్పుచూ, వెంటనే వారు 14 ఒంటెలను ధాన్యగారముతో సహా కొనుగోలు చేసి వాటిలో 9 ఒంటెలను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి పంపించారు. వాటిని చూసి ఇవి ఎక్కడివి? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగి తెలుసుకున్నారు. అందుకు అనుచరులు వీటిని హజ్రత్ ఉస్మాన్ రజి మీ కోసం బహుమానముగా పంపించారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖములో ఆనందం, సంతోషం కనిపించ సాగాయి. కాని దాంబికుల ముఖాలలో ఆందోళన, బాధ కనిపించసాగింది. అప్పుడు కూడ నేను చూసిన దృశ్యమేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు చేతులను పైకి ఎత్తారు, ఎంతగా అనగా వారి (స) భుజాల క్రింది తెలుపు కనిపించ సాగింది. ఆపై హుజూర్ (స) హజ్రత్ ఉస్మాన్ రజి కోసం దుఆ చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతరుల కొరకు ఇలాంటి దుఆ చేయడంను నేను ఇంతకు ముందుగాని, ఈ ఘటన తరువాత గాని ఎప్పుడు చూడలేదు, వినలేదు. ఆ దుఆ ఇలా గలదు. **అల్లాహుమ్మ అఅతి ఉస్మాన, అల్లాహుమ్మ అఫ్‌అల్ బి ఉస్మాన.** అనగా ఓ అల్లాహ్ ఉస్మాన్‌కు అధికముగా అనుగ్రహించుము, ఓ అల్లాహ్! ఉస్మాన్‌పై నీ అనుగ్రహాలను, కరుణను కురిపించుము.

హజ్రత్ ఆయిషా రజి ఇలా తెల్పినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా ఇంటికి వచ్చారు. ఇంట్లో మాంసాన్ని చూసి దీనిని ఎవరు పంపించారు? అని ప్రశ్నించారు. అందుకు నేను హజ్రత్ ఉస్మాన్ రజి పంపించారని సమాధానం ఇచ్చాను. మరల వారిట్లు తెలిపారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు చేతులను పైకి ఎత్తి హజ్రత్ ఉస్మాన్ రజి కోసం దుఆ చేస్తుండగా నేను చూశాను. (మజ్మఅల్ జవాహిద్, సంపుటి 9, పుట 64, కితాబుల్ మనాకిబ్ బాబ్ ఇఆనతు ఫి జైషుల్ ఉస్రత్ వ ఫైరహు హదీస్ 14520, 14523, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ముహమ్మద్ బిన్ హిలాల్ తమ బాపమ్మ ఆధారంతో ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉస్మాన్ రజి తమ ఇంట్లోనే కట్టడి చేయబడిన రోజులలో హజ్రత్ ఉస్మాన్ రజికు సేవ చేయుటకు వారి బామ వెళ్ళేవారు. వారు ఇలా తెల్పుచున్నారు, కథకుడి బాపమ్మకు ఒక కొడుకు పుట్టాడు. ఆ బాలుడి పేరు హిలాల్ అని నామకరణం చేశారు. ఒకరోజు ఆమే ఉస్మాన్ రజి సేవకు వెళ్ళనందుకు, హజ్రత్ ఉస్మాన్ రజి ఆ మహిళను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆ మహిళ ఒక కుమారుడికి జన్మనిచ్చినదని తెల్పగా, అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ఆ మహిళకు 50 దిర్హములు, ఒక పెద్ద దుప్పటిలో నుండి కొంత భాగాన్ని పంపిస్తూ, ఆపై ఇది నీ కుమారుడి వజీఫా, ఇది అతనికి తొడిగించుటకు వస్త్రము, అతడు ఒక సంవత్సరం వయస్సుకు చేరుకున్నప్పుడు అతని వజీఫాను వంద దిర్హములకు పెంచుతాము అని తెల్పినట్లు మా బాపమ్మ నాతో చెప్పింది. (అల్ బదాయత్ వన్నిహాయత్ లి ఇబ్నే అసీర్ సంపుటి 4, పుట 206, భాగం 7, హిజ్రి 35వ సం॥, ఫసల్ ఫి జికర్ షై మిన్ సీరతు దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ఇబ్నే సయీద్ బిన్ యర్బూ ఇలా తెలిపారు: ఒకసారి నేను బాల్యంలో మధ్యాహ్నం వేళ ఇంటి నుండి బయటికి వచ్చాను. నా వద్ద ఒక చిలుక ఉన్నది, దానిని నేను మస్జిద్‌లో ఎగరవేస్తున్నాను. ఆ సమయంలో ఒక అందమైన వ్యక్తి మస్జిద్‌లో పడుకొని ఉన్నారు. వారి తల క్రింద ఒక ఇటుక పెద్ద తలదిండుగా ఉన్నది. దిండుకు బదులుగా ఇటుకను పెట్టుకున్నారు. నేను అక్కడే నిలబడి వారి అందాన్ని ఆశ్చర్యముతో చూడసాగాను. వారు కన్నులు తెరిచి ఓ బాలుడా! నీవు ఎవరివి? అని అడిగారు. నేను నా గురించి తెలుపగా వారు తమకు సమీపంలో నిద్రిస్తున్న మరొక బాలుడిని పిలిచారు. కాని ఆ బాలుడు పలుకకపోవడం వలన మరల వారు నాతో ఆ బాలుడిని తీసుకొని రమ్మని అన్నారు. కావున నేను ఆ బాలుడిని తీసుకొని వచ్చాను. ఆ వ్యక్తి ఆ బాలుడిని ఏదో తెమ్మని చెప్పారు, నన్ను మాత్రం అక్కడే కూర్చొమ్మని అన్నారు. ఆ బాలుడు ఒక

వెయ్యి దిర్హములను ఒక వస్త్రమును తీసుకవచ్చాడు. వారు అతని బట్టలను విప్పించి ఆ బట్టలను తొడిగించారు, ఆపై ఆ వెయ్యి దిర్హములను ఆ దుస్తువులలో కట్టిపెట్టాడు. నేను మా తండ్రి వద్దకు చేరుకొని జరిగినదంతయు వివరించాను. అందుకు మా తండ్రి ఓ కుమారుడా! నీకు ఇలా ఇచ్చిన వ్యక్తి ఎవరో తెలుసా? అని నన్ను అడిగారు. అందుకు నేను వారిని గూర్చి నాకు అంతగా తెలియదు, కాని వారు మస్జిద్‌లో పడుకొని ఉన్నారు, వారికి ఉన్నటు వంటి అందాన్ని నేను నా జీవితంలో ఇంత వరకు చూడలేదని సమాధానం ఇచ్చాను. అందుకు మా తండ్రిగారు "వారు అమీరుల్ మోమినీన్ హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి గారు" అని తెలియజేశారు. (అల్ బిదాయత్ వన్నిహాయత్ లి ఇబ్నే అసీర్, సంపుటి 4, భాగం 7, పుట 206-207, హిజ్రి 35వ సం॥. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ఇబ్నే జరీర్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉస్మాన్ రజి మస్జిద్‌కు వెళ్ళుచున్న తరుణంలో హజ్రత్ తల్హా రజి వారిని కలిసారు. ఆ సందర్భములో హజ్రత్ తల్హా రజి, హజ్రత్ ఉస్మాన్ రజితో నేను మీకు ఇవ్వవలసిన 50 వేల దిర్హములు నా వద్ద ఉన్నాయి. వాటిని తీసుకొనుటకు మీరు ఎవరినైన పంపించండి, నేను వారికి అప్పగించెదను అని అన్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి హజ్రత్ తల్హా రజితో నేను మీలో ఉన్నటు వంటి మంచితనం వలన నేను వాటిని మీకు బహుమానంగా ఇచ్చాను. వాటిని నేను తీసుకోదలచుకోలేదు అని అన్నారు.

అస్మఇ ఇలా ఉల్లేఖించారు. ఇబ్నే ఆమిర్ గారు ఖతన్ బిన్ ఔఫ్ హిలాలీను కర్మాన్ ప్రాంతానికి గవర్నర్‌గా నియమించారు. వారు నాలుగు వేల ముస్లిం సైన్యంతో అక్కడికి వెళ్ళారు. మార్గమధ్యలో అధిక వర్షం వలన ఒక వాగు చాలా జోరుగా ప్రవహిస్తున్నది. కావున వారి ప్రయాణం నిలిచిపోయింది. అందుకు కర్మాన్‌కు నిర్ణీత సమయంలో చేరుకోలేమనే ఆందోళన ఖతన్‌కు కలుగసాగింది. అందుకని వారు ఎవరైతే ఈ వాగును దాటి ముందుకు వెళ్ళుతారో వారికి 1000 దిర్హములు బహుకరించెదము అని ప్రకటించారు. అందుకు సైనికులలో అధికులు ఈదుకుంటూ వాగును దాటుటకు ప్రయత్నించారు. ఆ వాగు దాటిన ప్రతి వ్యక్తికి ఖతన్ 1000 దిర్హములు బహుమతిగా ఇవ్వండని ఆదేశించేవారు. మొత్తానికి సైన్యం మొత్తం ఆ వాగును దాటింది. అందుకు వారు 40లక్షల దిర్హములను బహుమానంగా ఇవ్వవలసి వచ్చింది. కాని గవర్నర్ మాత్రం ఖతన్‌కు అంతపెద్ద మొత్తాన్ని ఇవ్వడానికి నిరాకరించాడు. అందుకని ఖతన్ హజ్రత్ ఉస్మాన్ రజి సన్నిధికి జరిగిన వృత్తాంతాన్ని వ్రాసి పంపారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ ఆ నగదును ఖతన్‌కు ఇవ్వండి, ఎందుకనగా అతడు దైవ మార్గములో ముసల్మానులకు సహాయాన్ని అందించాడు అని గవర్నర్‌కు ఆదేశించారు. అలా ఆ రోజు ఆ వాగును ఈదుకుంటూ వెళ్ళినందుకు ఇవ్వబడిన బహుమానమునకు జవాయిజ్ అని నామకరణం చేయడం జరిగింది. జాయజ్ అనే పదానికి బహువచనం జవాయిజ్. (అల్ బిదాయత్ వన్నిహాయత్ లి ఇబ్నే అసీర్ సంపుటి 4, భాగం 7, పుట 208, హిజ్రి 35వ సం॥, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

హజ్రత్ ఉస్మాన్ రజి అనారోగ్యమునకు గురైనప్పుడు తదుపరి ఖలీఫాను నియమించండని ప్రజలు వారితో విన్నవించుకున్నారు. ఈ కథనమును హష్షామ్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఇలా తెల్పినారు. మర్వాన్ బిన్ హకం నాతో ఇలా అన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి తీవ్ర రక్తస్రావానికి గురైనప్పుడు పరిస్థితి ఎలా ఉండెననగా, వారి ముక్కులో నుండి కూడ రక్తం కారుతుండేది. అలా ఆ అనారోగ్యము వలన వారు హజ్ కూడ చేయలేక పోయారు. ఆ సమయంలో వారు వీలునామ వ్రాయించారు. ఆ సందర్భములో ఒక ఖురైష్ మిత్రుడు వారి సన్నిధికి చేరుకొని "మీ పరిస్థితి చూసినచో చాలా దయనీయముగా ఉన్నది కావున మీరు మీ తదుపరి ఖలీఫాగా ఎవరినైన నియమించండి" అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ప్రజలు ఖలీఫాను కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు, అందుకు అవును అని ఖురైష్ మిత్రుడు సమాధానం ఇచ్చాడు. మరల హజ్రత్ ఉస్మాన్ రజి ఎవరిని ఖలీఫాగా నియమించాలని భావిస్తున్నారు? అని ప్రశ్నించారు. అందుకు ఆ మిత్రుడు మౌనాన్ని దాల్చాడు. అంతలోనే మరొక వ్యక్తి బహుశా నా అభిప్రాయం మేరకు హారిస్ అయి ఉండ వచ్చును. వారు కూడ వచ్చి ఖలీఫాను నియమించండి అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి వారిని కూడ ప్రజలు కోరుకుంటున్నారా? అని ప్రశ్నించగా, అవును అని సమాధానం ఇచ్చాడు. మరల హజ్రత్ ఉస్మాన్ రజి " ఎవరిని ఖలీఫాగా నియమించాలని భావిస్తున్నారు?" అని వారిని కూడ ప్రశ్నించారు. అందుకు ఆ వ్యక్తి కూడ మౌనాన్ని దాల్చాడు. బహుశా జుబైర్‌ను కోరుకుంటున్నారా? అని హజ్రత్ ఉస్మాన్ రజి ఆ వ్యక్తిని అడుగగా, అవును అని ఆ వ్యక్తి సమాధానం ఇచ్చాడు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి ఏ దైవం చేతిలో నా ప్రాణాలు ఉన్నాయో ఆ దైవ ప్రమాణముగా తెల్పుచున్నాను. నిశ్చయముగా వారు వారందరిలో ఉత్తములు, పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారిని చాలా ఎక్కువగా ప్రేమించేవారు అని అన్నారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్సహాబున్నబి, బాబ్ మనాకిబ్ జుబైర్ బిన్ అవామ్, హదీస్ 3717).

హజ్రత్ ఉస్మాన్ రజికు దైవవాణిని లిఖించు భాగ్యము కూడ లభించినది. ముజమ్మిల్ అధ్యాయము అవతరించినప్పుడు ఆ అధ్యాయమును లిఖించు భాగ్యము హజ్రత్ ఉస్మాన్‌రజికు లభించినది. ఉమ్మే కుల్సూమ్ బిన్ సుమామ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉస్మాన్ రజిను గూర్చి ప్రజలు మమ్ములను అడుగుచున్నారు, కావున మీరు మాకు హజ్రత్ ఉస్మాన్ రజి విశిష్టతలను గూర్చి తెలుపండి అని నేను హజ్రత్ ఆయిషా రజితో విన్నవించు కున్నాను. అందుకు హజ్రత్ ఆయిషా రజి ఇలా వివరించారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు హజ్రత్ ఉస్మాన్ రజిను మా ఇంట్లోనే ఒక తీవ్ర ఎండకాలపు రాత్రి చూశాను. ఆ సమయంలో జిబ్రాయిల్ అలైహిస్సలాం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు దైవవాణిని అందిస్తున్నాడు. హుజూర్ (స) పై దైవవాణి అవతరిస్తున్న సమయంలో హుజూర్ (స)కు చాలా భారముగా ఉంటుంది. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. **ఇన్నా సనుల్‌ఖి అలైక ఖౌలన్ సఖీలా** ( ముజ్జమ్మిల్ : 6) అనగా నిశ్చయముగా మేము మీపై ఒక భారమైన వాక్యములను అవతరింప జేయుదుము. హజ్రత్ ఉస్మాన్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు కూర్చొని దైవవాణిని లిఖిస్తున్నారు. ఓ ఉస్మాన్ ! వ్రాస్తూపొమ్ము అని హుజూర్ (స) ఆదేశిస్తూనే ఉన్నారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇంతటి సాన్నిహిత్యాన్ని అల్లాహ్ తాలా కేవలం ఎంతో గౌరవ ప్రదమైన, ఉత్తమమైన మహాత్మునికే అనుగ్రహిస్తాడు. (కంజూలే ఆమాల్, సంపుటి 7, భాగం 13, పుట 23, కితాబుల్ ఫజాయిల్ ఫజాయిలుస్సహాబ హదీస్ 36217, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004).

హజ్రత్ అబూబకర్ రజి తమ కాలంలో లిఖించబడినటు వంటి ఖుర్‌ఆన్ ప్రతులను కూర్పు చేయడం ప్రారంభించారు. ఆ తరువాత వాటిని వారు తమ వద్దనే జాగ్రత్తగా దాచిపెట్టారు, వారి తరువాత హజ్రత్ ఉమర్ రజి వద్ద ఆ ప్రతులు ఉండేవి. ఆ తరువాత హజ్రత్ హఫ్సా బిన్తే ఉమర్ రజి వద్ద ఉండేవి. హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్‌ను అధిష్టించినప్పుడు వారి వద్దకు ఈ ప్రతులు చేరు కథనములు ఈ విధముగా గలవు. హజ్రత్ హుజైఫా బిన్ యమాన్ ఇలా ఉల్లేఖించారు. వారు ఇరాక్ ప్రజలతో కలసి ఆర్మీనియా మరియు ఆజర్‌బాయిజాన్ ప్రాంతాలను జయించడం కోసం సిరియా సైన్యంతో యుద్ధం చేస్తున్నారు. యుద్ధం తరువాత వారు తిరిగి హజ్రత్ ఉస్మాన్ రజి సన్నిధికి చేరుకున్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఖుర్‌ఆన్ పారాయాణం చేయు విధానంను చూసి హజ్రత్ హుజైఫా రజికు ఆందోళన కలుగసాగింది. అందుకని వారు హజ్రత్ ఉస్మాన్ రజితో "ఓ అమీరుల్ మోమినీన్! యూదులు, క్రైస్తవులు దైవ గ్రంథ విషయంలో విభేధించుకున్నట్లుగా ఈ సమాజం పవిత్ర ఖుర్‌ఆన్ విషయంలో విభేదించుటకు ముందే ఈ సమాజాన్ని అదుపు చేయండి" అని విన్నవించు కున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి "మేము ఆ ప్రతులను ఆధారము చేసుకొని మరికొన్ని ప్రతులును తయారు చేయించడం కొరకు మీ వద్ద ఉన్నటు వంటి ఖుర్‌ఆన్ ప్రతులను మాకు ఇవ్వండి, ప్రతులు సిద్ధం కాగానే మీ ప్రతులను మీకు తిరిగి ఇస్తాము" అని హజ్రత్ హఫ్సా రజి సన్నిధికి సందేశం పంపించారు. ఆ క్రమంలో హజ్రత్ హఫ్సా రజి ఆయా ప్రతులను హజ్రత్ ఉస్మాన్ రజి సన్నిధికి పంపించారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజి, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రజి, హజ్రత్ సయీద్ బిన్ ఆస్‌రజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ హారిస్ బిన్ హష్షామ్ రజిలను ఆయా ప్రతులకు ప్రతి ప్రతులను తయారు చేయండని ఆదేశించారు. చివరలో పేర్కొనబడిన ముగ్గురు ఖురైష్ అనుచరులతో హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా అన్నారు. ఖుర్‌ఆన్ విషయంలో ఏవేని బేధా భిప్రాయములు మీకు మరియు జైద్‌ల మధ్య ఏర్పడినచో మీరు ఖురైష్‌ల విధానంలో ప్రతులను లిఖించండి. ఎందుకనగా పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథము ఖురైష్‌ల మాతృభాషలో అవతరించినది. కావున ఆ అనుచరులు ఆ విధముగానే నడుచుకున్నారు. మొత్తానికి ఖుర్‌ఆన్ ప్రతులు సిద్ధము కాగానే హజ్రత్ ఉస్మాన్ రజి అసలు ప్రతులను మరల హజ్రత్ హఫ్సా రజికు పంపించారు. అలా తయారు చేయించిన అనేక ఖుర్‌ఆన్ ప్రతులను వివిధ ప్రాంతాలకు పంపిస్తూ, ఈ ప్రతులు కాకుండా మరెలాంటి ప్రతులు ఉన్నా వాటిని కాల్చి కనుమరుగు చేయండి అని ఆదేశాలు జారి చేశారు. (సహి బుఖారి, ఫజాయిలుల్ ఖుర్‌ఆన్ బాబ్ జమఅల్ ఖుర్‌ఆన్ హదీస్ 4986-4987).

అల్లామా ఇబ్నుల్ తీన్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజిలు ఖుర్‌ఆన్ కరీంను కూర్పు చేసిన విషయపు కథనాలలో కొద్దిపాటి విభేదము ఉన్నది. అదేమనగా హజ్రత్ అబూబకర్ రజి ఖుర్‌ఆన్ కంఠస్తులు ఒకవేళ త్వరగా చనిపోయినచో బహుశా వారి మృతి వలన ఏ భాగమైన వృథా అయ్యే అవకాశం ఉన్నదనే భయంతో ఖుర్‌ఆన్‌ను కూర్పు చేసి ఒక గ్రంథముగా సిద్ధముగా చేయించారు. ఎందుకనగా అంతకు ముందు ఒక గ్రంథ రూపంలో లేకుండెను. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ క్రమ పద్ధతిలో ఖుర్‌ఆన్ సూక్తులను కంఠస్తం చేయించారో ఆ క్రమపద్ధతిలోనే ఆయా ఖుర్‌ఆన్ సూక్తులను హజ్రత్ అబూబకర్ రజి కూర్పు చేయించారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి ఖుర్‌ఆన్ కరీంను మరల అధిక ప్రతులను చేయుటకు గల కారణమేమనగా, ప్రజలు ఖుర్‌ఆన్‌ను భిన్నమైన విధానంలో పారాయాణం చేయడం ప్రారంభించారు. అనగా ప్రజలు తమ తమ పద్ధతిలో, వ్యాకరణమును అనుసరించి ఖుర్‌ఆన్ పారాయణం చేయడం ప్రారంభించారు. ఫలితముగా ఒకరు మరొకరి పారాయణ విధానాన్ని తప్పుపట్టసాగారు. అందుకు వారు ఈ విభిన్నత చాలా తీవ్రమైన పరిణామాలకు దారి తీయవచ్చుననే భయంతో హజ్రత్ అబూబకర్ రజి ఆధ్యాయము, సూక్తుల క్రమపద్ధతిలో కూర్పు చేసి గ్రంథముగా సమకూర్చిన ప్రతులను తీసుకొని ఖురైష్‌ల వ్యాకరణ విధానమును అనుసరించి అనేక ప్రతులను సిద్ధం చేయించారు. ఆపై ఖుర్‌ఆన్ ఖురైష్‌ల భాషలో అవతరించినది అని అందుకు కారణంను చూపారు. ప్రారంభ కాలములో సులువుగా ఖుర్‌ఆన్ పారాయణం చేయడం కోసం ఇతర వ్యాకరణ విధానములను అనుసరించి పారాయణం చేయుటకు అనుమతించబడినప్పటికి, తరువాత ఎదురైన పరిణామాలను దృష్టి యందుంచుకొని ఇకపై అలాంటి అవసరం లేదని భావించి ఒకే భాష వ్యాకరణంను అనుసరించి ఖుర్‌ఆన్ పారాయణం చేయుటకు హజ్రత్ ఉస్మాన్ రజి ఆదేశించారు. అల్లామా ఖర్తబీ మరల ఇలా తెలిపారు: తమ కంటే పూర్వము హజ్రత్ అబూబకర్ రజిపూర్తి చేసిన కార్యమును హజ్రత్ ఉస్మాన్ రజి ప్రజలకు అనువైన విధానంలో కూర్పు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందని ఎవరైన ప్రశ్నించినచో అందుకు సమాధానమేమనగా, హజ్రత్ ఉస్మాన్ రజి పుటలకూర్పు పునరుద్దరణ ఆంశంతో ప్రజలను ఏకం చేయలేదు. మీరు చూడలేదా! హజ్రత్ ఉస్మాన్

రజి హజ్రత్ ఉమ్మొల్ మోమినీన్ హజ్రత్ హఫ్సా రజి గారికి మీ వద్ద ఉన్నటు వంటి సంకలనమును మాకు ఇవ్వండి మేము దానిని చూసి ఇతర ప్రతులను సిద్ధం చేసిన తరువాత మీకు ఆ సంకలనమును తిరిగి ఇచ్చివేయుదుము అని సందేశాన్ని పంపారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా ఎందుకు చేశారనగా, ఖుర్ఆన్‌ను పారాయాణం చేయు విధానంలో ప్రజలు భిన్నాభిప్రాయాలను కల్గియున్నారు. ఎందుకనగా అనుచరులు వివిధ నగరాలకు వెళ్ళిపోయారు. పారాయణపు విధానంలో ఏర్పడిన భిన్నాభిప్రాయాలు చాలా తీవ్ర పరిణామాలకు దారి తీస్తున్నాయి. సిరియా మరియు ఇరాక్ ప్రజల మధ్య హజ్రత్ హుజైఫా రజి తెల్పినట్లుగా తీవ్ర పరిణామాలకు దారి తీశాయి. (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రచయిత అలీ ముహమ్మద్ సలాబి, పుట 231-232, దారుల్ మఅరుఫ బెహ్‌రూత్ లిబ్నాన్ 2006).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి "ఆలా అధ్యాయములోని **సనుఖ్‌రిఉక ఫలా తన్‌సా** అనే సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు. ఈ సూక్తి అర్థమేమనగా మేము నీకు ప్రళయ దినము వరకు మరిచిపోలేని సూక్తులను నేర్పించెదను. ఒక విధముగా చెప్పదలచినచో ఈ గ్రంథము నేడు ఎలా ఉన్నదో ఇక ముందు కూడ అలాగే సురక్షితముగా ఉంటుంది అని అర్థం. కావున ఇందుకు సాక్ష్యమేమనగా, ఇస్లాంకు తీవ్ర శత్రువులైన అన్యమతస్థులు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ రూపంలో ఖుర్ఆన్ గ్రంథమును అప్పగించారో అదే రూపంలో నేటికి ఉన్నదని అంగీకరిస్తారు. నోల్డ్ కే, స్ప్రింగర్, విలియం ముయూర్ వంటి వారు కూడ తమ తమ రచనలలో స్వీకరించిన విషయమేమనగా, కేవలం ఖుర్ఆన్ గ్రంథము కాకుండా మరే ధార్మిక గ్రంథము విషయంలో కూడ దాని స్థాపకులు ఈ ప్రపంచానికి అప్పగించిన రూపంలోనే నేడు ఉన్నదని మనము ఖచ్చితముగా, నమ్మకముగా చెప్పలేము. కేవలం ఖుర్ఆన్ కరీం అనే ఒక్క గ్రంథమును గూర్చియే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు ఏ రూపంలో ఇచ్చారో నేటికి కూడ అదే రూపంలో ఉన్నదని ఖచ్చితముగా చెప్పగలము అని పేర్కొన్నారు. ఖుర్ఆన్ గ్రంథమును అల్లాహ్ తాలా అవతరింపజేశాడని వారు నమ్మడం లేదు, ఎందుకనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ఆ గ్రంథాన్ని రచించారు అని భావిస్తారు కావున, ఏ రూపంలో అల్లాహ్ తాలా అవతరింపజేశాడో ఆ రూపంలోనే నేటికి సురక్షితముగా ఉన్నదని అనకుండా, ఏ రూపంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పగించారో ఆ రూపంలోనే నేటికి ఈ ప్రపంచంలో సురక్షితముగా ఉన్నదని అంగీకరిస్తారు. ఈ క్రమంలోనే సర్ విలియం ముయూర్ తమ రచన అయిన **ది ఖుర్ఆన్**లో ఇలా వ్రాసారు. " ఏ విధముగానైతే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకు చదివి వినిపించారో అదే విధముగా నేటికి కూడ ఖుర్ఆన్ కరీం ప్రతి అక్షరం ఆ విధముగానే సురక్షితముగా ఉన్నట్లు ఆధారాలను చూసినచో మనశ్శాంతి కల్గుతుంది."

మరల సర్ విలియం ముయూర్ తన రచన **లయిఫ్ ఆఫ్ ముహమ్మద్** (స)లో ఈ విధముగా వ్రాసారు: నేడు మన ముందు ఉన్నటువంటి పవిత్ర ఖుర్ఆన్ నిశ్చయముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చినటు వంటి ఖుర్ఆన్ వలే సురక్షితముగా ఉన్నదనుటలో ఎలాంటి అనుమానం లేదు. ఊహజనికమైన విషయమేమనగా ఈ ఖుర్ఆన్‌ను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే స్వయముగా తమ కాలంలో లిఖింపజేసి, మరికొన్ని సందర్భాలలో స్వయముగా వారే కొన్ని చోట్ల మార్పులు చేర్పులు చేసి ఉండవచ్చును. మరల ఇలా వ్రాసారు: మేము ఎన్నో విశ్వసనీయమైన అంశాలను ఆధారముగా చేసుకొని తెల్పునదేమనగా, ఖుర్ఆన్‌లో ఉన్నటు వంటి ప్రతి సూక్తి, అసలైనదే. అవి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మార్పులు చేర్పులు చేయని సూక్తులు. "

మరల జర్మనీకి చెందిన విమర్శకుడు నోల్డ్ ఇలా వ్రాసాడు: బహుశా లిఖిత పూర్వకమైన ఏమైన దోషాలు ఉన్నట్లైతే ఉండవచ్చును కాని, అనగా లిఖించునప్పుడు ఏమైన తప్పులు దొర్లవచ్చును కాని ఉస్మాన్ రజి ఈ ప్రపంచం ముందుకు తీసుకవచ్చిన ఖుర్ఆన్ మాత్రం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు అప్పగించినటు వంటి ఖుర్ఆన్‌యే అనుటలో ఎలాంటి సందేహం లేదు. దాని క్రమపద్ధతిని చూసినచో ఆశ్చర్యమేస్తుంది. ఖుర్ఆన్‌లో తరువాత కాలంలో కూడ కొన్ని మార్పులు చేర్పులు జరిగాయని నిరూపించుటకు పాశ్చత్య దేశీయులు చేసిన ప్రయత్నాలు కూడ ఫలించ లేదు.

మొత్తానికి యురోపియన్ రచయితలు కూడ " ఖుర్ఆన్ బాహ్యమైన రక్షణ విషయంను చూసినచో అందులో ఎలాంటి అనుమానానికి చోటు లేదు. ఒక విధముగా చెప్పాలంటే ఖుర్ఆన్‌లో ఉన్నటు వంటి ఒక్కొక్క అక్షరం, ఒక్కొక్క పదం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల ముందు చదివి వినిపించినవే అని ఖచ్చితముగా చెప్పగలము. " అని అంగీకరించారు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 8, పుట 421-422).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా తెల్పినారు: "ప్రజలు హజ్రత్ ఉస్మాన్ రజిను ఖుర్ఆన్ మజీద్‌ను కూర్పు చేసినవారని చెప్పుకొస్తారు, వాస్తవానికి ఇది సరికాదు. హజ్రత్ ఉస్మాన్ రజి కేవలం ఒక సూక్తిని మరొక సూక్తితో కలిపి వ్రాయించారు. కావున వారిని ఖుర్ఆన్‌ను ప్రచురింప జేసినవారని పేర్కొన్నచో చాలా బాగుటుంది. ఎందుకనగా వారి ఖిలాఫత్ కాలంలో ఇస్లాం సుదూర ప్రాంతాలకు చేరుకున్నది. అందుకే వారు మరికొన్ని ఖుర్ఆన్ ప్రతులను లిఖింపజేసి వాటిని మక్కా, మదీనా, బస్రా, కూఫా, అల్ జజాయిర్ ప్రాంతాలకు పంపించారు. ఇక ఆధ్యాయముల కూర్పు విషయం చూసినచో అల్లాహ్ తాలా అభీష్టం మరియు క్రమపద్ధతి మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే ఖుర్ఆన్ గ్రంథరూపం దాల్చినది. కావున ఇకపై ఆ గ్రంథాన్ని పారాయణం చేయించడం, ప్రోగు చేయడం మన బాధ్యత." (హఖాయిఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 4, పుట 272).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పినారు: హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో మక్కా వారు మక్కాలో ఉండి, మదీనా వారు మదీనాలో ఉండి, నజద్ వారు నజద్‌లో ఉండి, తాయిఫ్ వారు తాయిఫ్‌లో ఉండి, యమన్ వారు యమన్‌లో ఉండి, ఒకరు మరొకరి భాషలను, సామెతలను నేర్చుకోకుండ ఉండడం సాధ్యమయ్యేది కాదు. ఎందుకనగా మదీనా అంతర్జాతీయ రాజధానిగా మారిపోయింది, వివిధ జాతులన్ని ఏకమయ్యాయి. మరోవైపు మదీనా వారు పాలకులైనారు. వారిలో మక్కా నుండి వచ్చిన ముహాజిర్ల సంఖ్యయే అధికముగా ఉన్నది. స్వయముగా మదీనా వారు కూడ మక్కావారితో నివసిస్తు చేస్తూ హిజాజి అరబి భాషను నేర్చుకున్నారు. చట్టాన్ని వారు అమలు చేసేవారు, సంపద వారి చేతిలోనే ఉండేది అనగా అధికారం వారి చేతిలో ఉన్నందున ప్రపంచీకుల దృష్టి వారి వైపు ఉన్నది. అందుకని ఆ కాలంలో తాయిఫ్, నజద్, మక్కా, యమెన్ మరియు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో మదీనాకు వస్తూ పోతూ ఉండేవారు. మదీనాలో ఉన్నటు వంటి అన్సార్ మరియు ముహాజిర్లను కలుసుకొని వారి నుండి ఇస్లాం ధర్మమును నేర్చుకునేవారు. అలా దేశంలో అరబి భాష జాతీయ్య భాషగా మారిపోయింది. అలా వస్తూ పోయేవారిలో కొందరు మదీనాలోనే నివాసంను ఏర్పర్చుకున్నారు. అలా వారి మాతృభాష కూడ హిజాజి భాషయే అయిపోయినది. వీరు తిరిగి తమ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు, వీరు ధార్మిక పండితులు, ఉపాధ్యాయులు అయినందున తప్పకుండా వీరి ప్రభావం వారి ప్రాంతీయులపై పడేది. ఇవియే గాకుండా యుద్ధముల కారణంగా కూడ అరబ్‌కు చెందిన అనేక తెగలవారు ఒకేచోట ఉండేవారు. ప్రముఖ అనుచరులే వారి నాయకులుగా కొనసాగేవారు. కావున వారి అనుసరణ మరియు వారి సాన్నిహిత్యం వలన కూడ సహజముగానే ఒకే రకమైన భాష అలవర్చుకునేవారు. కావున ప్రారంభంలో ఖుర్ఆన్ మజీద్‌ను బోధనలను అర్థం చేసుకోవడంలో సమస్యలు ఎదురైనప్పటికి మదీనా రాజధానిగా ఏర్పడిన తరువాత అరబ్ తెగలన్నింటికి మదీనా కేంద్రముగా ఉన్నందున వివిధ తెగల వారు పదే పదే మదీనాకు వస్తూ పోతున్నందున వారి మధ్య భాషా పరమైన సమస్యకు చోటు ఉండేది కాదు. ఎందుకనగా ఆ సమయంలో విజ్ఞాన వంతులందరు ఖుర్ఆన్ భాష పట్ల పూర్తి అవగాహనను కల్గియున్నారు. ప్రజలందరు పూర్తిగా నేర్చుకున్న తరువాత ఇక నుండి ప్రజలందరు హిజాజి పారాయణ విధానంలోనే ఖుర్ఆన్ పారాయణం చేయాలని, ఇతర విధానాలకు అనుసరించ కూడదని హజ్రత్ ఉస్మాన్ రజి ఆదేశించారు. వారి ఈ ఆదేశం వెనుక ఉన్న ఆంతర్యమేమనగా, ప్రజలందరు అరబి భాషను వాడుక భాషగా ఉపయోగిస్తున్న తరుణంలో అట్టి అరబి భాషకు బదులుగా ఇతర భాషలను ఉపయోగించడంలో ఏ మాత్రం అర్థం ఉండదు. అందుకే అనుమతి ఇవ్వలేదు.

హజ్రత్ ఉస్మాన్ జారీ చేసిన ఆ ఆదేశం వలనే సున్నీ వర్గీయులను వ్యతిరేకించే షియా వర్గీయులు ప్రస్తుత ఖుర్ఆన్‌ను ఉస్మాన్ సంకలనం అని అంటారు, కాని వాస్తవానికి వారి ఆరోపణ సరైనది కాదు. హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాపత్ కాలం నాటికి అరబ్‌ల కలయికలు జరిగి చాలా కాలం గడిసి పోయింది. వారు పరస్పరం కలుసుకోవడం వలన ఒకరు మరొకరి భాషలోని వ్యత్యాసాలను స్పష్టముగా గుర్తించసాగారు. అందుకే ఆ సమయంలో పారోయణంలో కూడ ప్రజలకు వివిధ యాసలలో పవిత్ర ఖుర్ఆన్‌ను పారాయణం చేయుటకు అనుమతించవలసిన అవసరం లేకుండెను. అది కేవలం తాత్కాలిక అనుమతి మాత్రమే. అందుకు కారణం ప్రారంభ కాలము, అనేక తెగలకు చెందిన ప్రజలు, పైగా భాషలోని చిన్నపాటి తప్పుడు ఉచ్చరణల వలన భావమే మారిపోయే అవకాశం ఉండెను. ఈ లోపం వల్లనే అసలైన దైవవాణి ఉచ్చరణకు బదులుగా అనగా అల్లాహ్ యొక్క వాణికి అనుగుణముగా గాకుండా తాత్కాలికముగా ఆయా తెగల వాడుకలో ఉన్నటు వంటి కొన్ని పదాలను ఉచ్చరించుటకు అనుమతి నిచ్చారు. తద్వారా పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను అర్థం చేసుకోవడంలో, ఖుర్ఆన్ బోధనలను నేర్చుకోవడంలో ఎలాంటి ఆటంకం ఏర్పడకూడదని భావించారు. ప్రతి భాషాపరుడు తమ భాషకు అనుగుణమైన విధానంలో ఆదేశాలను అర్థం చేసుకొని, తమకు అనువైన యాసలోనే సులువుగా పారయణం చేయవచ్చును. ఈ అనుమతిపై 20 సంవత్సరాల కాలం గడిచిపోయిన తరువాత కాలం ఒక నూతన రూపాన్ని దాల్చింది. జాతులు కూడ ఒక నూతనత్వంను ఏర్పర్చుకున్నాయి. వివిధ తెగలలో విడిపోయిన అరబ్ ప్రజలందరు ఒకే బలమైన జాతిగా, ఒక శక్తి వంతమైన రాజ్యముగా రూపుదిద్దుకున్నది. దేశంలో చట్టాలను అమలు పర్చడం, విద్యా విధానాన్ని కొనసాగించడం వంటివి వారి ఆధ్వర్యంలోకి వచ్చాయి. ప్రాంతాల విభజన అధికారం కూడ వారి చేతికి వచ్చింది. నిబంధనలు, శిక్షాస్మృతిని అమలు చేయు విధానంను వారు ప్రారంభించారు. వీటన్నింటిని మించి ఖుర్ఆన్ అసలైన భాషను అర్థం చేసుకోవడంలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదు. ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు పరిస్థితుల దృష్ట్యా తాత్కాలికముగా అనుమతించబడిన యాసలను హజ్రత్ ఉస్మాన్ రజి రద్దు చేశారు. దేవుని ఆకాంక్ష కూడ ఇదే. కాని షియ్యా వర్గీయులు హజ్రత్ ఉస్మాన్ రజిను అనేక ఖుర్ఆన్ పారాయణ యాసలను రద్దు చేసి కేవలం ఒకే ఒక యాసను అమలు పరిచారని ఇదొక పెద్ద నేరంగా చూపుతారు. వాస్తవానికి వారు ఆలోచించి చూసినచో అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌ను ఇతర యాసలలో పారాయణం చేయుటకు అనుమతి ఇస్లాం యొక్క రెండవ దశలో ఇచ్చాడుకాని, మొదటి దశలో కాదనే విషయాన్ని వారు సులువుగా అర్థం చేసుకోగలరు. దీని స్పష్టమైన అర్థమేమనగా, పవిత్ర ఖుర్ఆన్ అరబి భాషలో అవతరించినప్పటికి ఇతర తెగల వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత వారి సౌలభ్యం కొరకు ఇతర యాసలలో పారాయణం చేయుటకు అనుమతి లభించినది. కొన్ని సందార్భలలో ఒక తెగవారు భాషాపరంగా ఇతర తెగల వారితో బేధాభిప్రాయాన్ని కల్గియుండవచ్చును. లేక ఆయా పదాల ఉచ్చరణను సరైన విధముగా ఉచ్చరించలేక పోవచ్చును. లేక ఆయా పదాల రీత్య అర్థాలు మారిపోతుండవచ్చును. అందుకే

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకు కొన్ని విభేదిత పదాల ఉచ్చరణకు బదులుగా వాటి స్థానంలో ఇతర పదాల ఉచ్చరణకు అనుమతినిచ్చారు. కాని ఆ విధానం వలన ఆ సూక్తుల అర్థంలోగాని, భావంలోగాని ఆ పదాలు ప్రభావం చూపేవి కావు. ఒకవేళ ఇందుకు అనుమతించక పోయినచో తప్పకుండా ప్రభావం చూపేది. కావున ఇందుకు ఆధారం ఈ ఘటన ద్వారా మనకు తెలుస్తుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆధ్యాయమును అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్‌కు ఒక విధముగా నేర్పించారు, హజ్రత్ ఉమర్‌కు మరో విధముగా నేర్పించారు. ఎందుకనగా హజ్రత్ ఉమర్ నగరానికి చెందినవారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ మేకలు, గొర్రల కాపరి. అందువలన వారికి గ్రామీణ ప్రాంతపు ప్రజలతో ఎక్కువ సంబంధాలు ఉండేవి. కావున వారి ఇరువురి ఉచ్చరణలో వ్యత్యాసం ఉండేది. ఒకరోజు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ ఆ అధ్యాయమునే పారాయణం చేస్తుండగా, హజ్రత్ ఉమర్ వారి ప్రక్క నుండి వెళ్ళుచున్నారు. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి కొద్ది పాటి వ్యత్యాసంతో ఆ అధ్యాయంను పారాయణం చేస్తుండగా విన్నారు. పదాలు ఒక విధముగా ఉండగా వీరేంగి మరో విధముగా పారాయణం చేస్తున్నారని వారికి ఆశ్చర్యం కల్గింది. అందుకని వారు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ మెడలో త్రాడు వేసి పదా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఇప్పుడే నీ సంగతి తేలుస్తాను. అధ్యాయపు పదాలు ఒక విధముగా ఉంటే నీవు మరొక విధముగా పారాయణం చేస్తున్నావు అని వెంట తీసుకెళ్ళారు. మొత్తానికి వారు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవచ్చి ఓ రసూలుల్లాహ్ ! మీరు నాకు ఈ అధ్యాయమును ఈ విధముగా నేర్పించారు. కాని అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ మరొక రకముగా పారాయణం చేస్తున్నారు అని విన్నవించుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్‌తో నీవు ఎలా పారాయణం చేస్తున్నావో వినిపించుము అని ఆదేశించారు. అందుకు వారు తప్పుచేశానని భయంతో వణుకడం ప్రారంభించారు. ఆ దృశ్యాన్ని చూసి భయపడకుము, పారాయణం చేసి వినిపించుము అని మరల ఆదేశించారు. అందుకు వారు పారాయణం చేసి వినిపించారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సరిగానే పారాయణం చేశాడు కదా? అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్! నాకు మీరు ఈ విధముగా నేర్పించారు కదా? అని విన్నవించుకున్నారు. అందుకు ఆ విధానం కూడ సరైనదే అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఖుర్ఆన్ ఏడు పారాయణపు యాసలలో అవతరించబడింది. కావున మీరు ఈ చిన్న చిన్న విషయాలను గూర్చి గొడవ పడకండి అని తెలిపారు. ఈ వ్యత్యాసానికి గల కారణమేమనగా అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ గొర్రెల కాపరి, కావున వారి యాస వేరుగా ఉంటుందని భావించిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి వారి యాసలోనే పవిత్ర ఖుర్ఆన్‌ను నేర్పించారు. హజ్రత్ ఉమర్ రజి నగరానికి చెందిన వారు కావున, అందుకే వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అసలైన మక్కా భాషలో అవతరించిన యాసలోనే పవిత్ర ఖుర్ఆన్‌ను నేర్పించారు. ఈ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్‌కు వారి యాసలో, పద్ధతిలో పవిత్ర ఖుర్ఆన్‌ను పారాయణం చేయుటకు అనుమతినిచ్చారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హుకు ప్రత్యేకమైన అరబి భాషలో పారాయణం చేయుటను నేర్పించారు. వివిధ యాసల వలన ఇలాంటి చిన్న చిన్న వ్యత్యాసాలు కనిపించ సాగాయి. కాని ఈ వ్యత్యాసాలు భావపరంగా ఎలాంటి ప్రభావాన్ని చూపలేక పోయాయి. అవి కేవలం నాగరికత మరియు విద్యా విధానం మరియు భాష ఉచ్చరణలో ఉన్నటు వంటి వ్యత్యాసాల ఫలితమని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోగలరు.

మరల ఇలా అన్నారు: నాగరికత, ప్రభుత్వము ద్వారా అరణ్య జీవిత పరిస్థితి బదులు ఒక జాతీయత, భాష ఏర్పడినది. హిజాజీ భాష గురించి అందరికి అవగాహన కలిగినది. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ ఇట్లు భావించిరి. వారు సముచితంగానే భావించిరి. అనగా ఇక ముందు ఈ పఠన పద్ధతులను కొనసాగించుట విభేదమునకు కారణమగును. కావున ఈ పఠన పద్ధతుల వాడుకను ఇప్పుడు నిలిపి వేయవలెను. ఇతర పఠన గ్రంథములలో అది సురక్షితంగా వుండును. కావున ఎంతో సదుద్దేశముతో హిజాజీ పద్ధతిని అనగా అసలైన పఠన పద్ధతిని కొనసాగించి ఇతర పఠన పద్ధతులను నలిపి వేసిరి. అరబ్బులు, అరబ్బేతరులు ఒకే పద్ధతిలో పఠించుటకు హిజాజీ, ఆరంభ పద్ధతి ప్రకారము కొన్ని ప్రతులను వాడుకోవలెనని అనుమతించిరి.

(తఫ్సీరే కబీర్ సంపుటి 9, పుట 49–51).

ఇంకా కొంత ప్రస్తావన మిగిలినది. తర్వాత ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్. నేడు కూడ దుఆ కొరకు చెప్పదలచితిని. పాకిస్తాన్ కొరకు, అల్‌జజాయిర్ అహ్మదీయుల కొరకు కూడ, ప్రపంచములోని ఎక్కడెక్కడ అహ్మదీయులు ఇబ్బందులలో వున్నారో వారి కొరకు దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారి కష్టములను దూరము చేయుగాక! పాకిస్తాన్‌లో ప్రత్యేకంగా చట్టము వలన వివిధ సందర్భములలో అహ్మదీయుల కొరకు ఇబ్బందులు సృష్టించబడుతున్నాయి. ఇప్పుడు ఏ విధంగాను వారికి స్వాతంత్ర్యము లేనే లేదు. ఇదే విధంగా అల్‌జజాయిర్‌లో కూడ కొందరు ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు సృష్టిస్తున్నారు. అల్లాహ్ తఆలా అహ్మదీయులందరికి ఈ కష్టముల నుండి స్వతంత్రత కల్పించుగాక!

జుమా నమాజ్ తర్వాత నేను ఒక వెబ్‌సైట్‌ను కూడ ప్రారంభింతును. అది చైనా డెస్క్ వెబ్‌సైట్. కేంద్ర ఐ.టి. టీమ్ సహాయముతో ఈ వెబ్ సైట్ తయారు చేయబడినది. దీని ద్వారా చైనా భాషలో ఇస్లాం, అహ్మదియ్యత్ గురించి వివరంగా విషయములు తెలియును. ఈ వెబ్‌సైట్‌ను జమాఅత్ ముఖ్యమైన వెబ్‌సైట్ అల్‌ఇస్లాం ద్వారా మరియు విడిగా కూడ దర్శించవచ్చును. ఇందులో వివిధ శీర్షికల గురించి చాలా విషయములు చేర్చబడినవి. పవిత్ర ఖుర్ఆన్ చైనా భాష అనువాదపు నూతన ముద్రణ వేయబడినది. ఇంకా 23 వివిధ పుస్తకములు. లీఫ్‌లెట్స్ కూడ చేర్చబడినవి. ప్రశ్నోత్తరాల రూపంలో విభిన్న ప్రశ్నల సమాధానములు కూడ ఇందులో ఇవ్వబడినవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శీర్షికన హుజూర్ అఖ్దస్ అలైహిస్సలాం, ఖలీఫాల పరిచయం చేర్చబడినది. మొదటి పుటలో జమాఅత్ యొక్క ఇతర ఆరు వెబ్‌సైట్ల లింక్ ఇవ్వబడినది. ఇంకా సంప్రదింపుల కొరకు ఫోన్, ఫ్యాక్స్, ఇమెయిల్ వంటి ఇతర వివరములు పొందుపర్చబడినవి. అల్లాహ్ తఆలా ఈ వుబ్‌సైట్‌ను చైనా భాషీయుల మార్గదర్శనము కొరకు కారణమగునట్లు చేయుగాక! వారి హృదయములను ఇస్లాం, అహ్మదియ్యత్ కొరకు తెరుచుగాక!

ఇంకా నేను కొన్ని అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. చదించాల్సిన మొదటి జనాజ, ప్రస్తావన గౌ॥ ముహమ్మద్ యూనుస్ ఖాలిద్ మురబ్బి జమాఅత్ గారిది. మార్చి 15వ తేదీన గుండె ఆగిపోవడంతో 67 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

ముహమ్మద్ యూనుస్ ఖాలిద్ గారి దాద హజ్రత్ మియాం మురాద్ బఖ్ష్ గారు, వారి సోదరులు హజ్రత్ హాజీ అహ్మద్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులుగా వుండిరి. ఆరుగురు సభ్యుల బృందం ప్రేమ్‌కోట్ జిల్లా హాఫిజాబాద్ నుండి నడుచుకొంటూ ఖాదియాన్ చేరుకొనెను. ఈ బృందంలో హజ్రత్ హాజీ అహ్మద్ గారు కూడ చేరిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి. ప్రసాదముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో త్రాగునీరు అడగగా హుజూర్ ప్రసాదించిరి. గౌ॥ యూనుస్ ఖాలిద్ గారు రబ్వా నుండి పదవ తరగతిలో ఉత్తీర్ణులైన తర్వాత జామిఅహ్‌లో ప్రవేశము పొందిరి. జామిఅహ్‌లో చదువుతుండగానే అరబి ఫాజిల్ పట్టా కూడ పొందిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము వారు వసియ్యత్ చేసి వుండిరి. 1980 సం॥లో జామిఅహ్ అహ్మదియ్య నుండి షాహిద్‌లో ఉత్తీర్ణులైనారు. తర్వాత పాకిస్తాన్‌లో కూడ విదేశాలలో, ఆఫ్రీకాలో 40 సం॥ల వరకు జమాఅత్‌నకు వివిధ ప్రాంతాలలో సేవలందించిరి. వీరి స్మారకార్థం వీరి భార్య ముర్యమ్ సిద్ధీఖహ్ గారున్నారు. ఒక కుమారుడు అతీఖ్ అహ్మద్ ముబష్షిర్ మురబ్బి జమాఅత్ గారున్నారు.

ఈ అతీఖ్ అహ్మద్ ముబష్షిర్ గారిట్లు తెలిపిరి. నా తండ్రి ఆచరణతో కూడిన విద్వాంసులుగా వుండిరి. అల్లాహ్ తఆలా నాతో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ తరహాలో వ్యవహరించెనని అధికంగా నాకు చెప్పేవారు. నాకు ఎప్పుడైనా ఏదైనా అవసరమొచ్చినచో అల్లాహ్ తఆలా కరుణించి దానిని పూర్తి చేసేవాడు. నేను సైతం అనేక సార్లు ఈ విషయమునుశీఏ గమనించాను. రానా ముబారక్ అహ్మద్ గారి ఆధారంగా ఈ కుమారులే ఇంకా ఇట్లు వ్రాసిరి. లాహోర్‌లోని ఒక ప్రాంత సదర్ గారైన రానా గారిట్లనేవారు. జమాఅత్ పని ఎప్పుడు వచ్చినా గౌ॥ మురబ్బి గారు వెంటనే దానిని పూర్తి చేసేవారు. బూట్లు ధరించియున్నానా లేదా అని కూడ వారు ఆలోచించేవారు కాదు. పని కొరకు తక్షణమే వేగంగా బయలు దేరేవారు. ఆర్థిక త్యాగములో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారు. హరిపూర్ హజారా అమీర్ గారిట్లు తెలిపిరి. మురబ్బి గారు చందా చెల్లించుటలో తర్బీలా జమాఅత్ కొరకు ఆదర్శంగా నిలిచిరి. మృతి చెందిన పెద్దల చందా కూడ క్రమం తప్పకుండా చెల్లించేవారు. వారి సడ్డకుడు ఇట్లు తెలిపిరి. చదాల విషయములో చాలా జాగ్రత్త పాటించేవారు. తమ వసియ్యత్ చందాల చెల్లింపుల గురించి ఎల్లప్పుడు జాగరూకతతో వుండేవారు. కీర్తి కేశవులు చాలా దుఆలు చేసేవారు, సాదా జీవితము గడిపేవారు. బీదలను వెతికి రహస్యగా వారికి ఆర్థిక సహాయము అందించేవారు. బంధువులలో పేద అమ్మాయిల వివాహముల సందర్భమున కట్నకానుకలు కొని అందించేవారు. బంధువుల ఇట్లంటున్నారు. సానుభూతిపరులైన పేదల పెన్నిధిని మేము కోల్పోయాము. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

రెండవ జనాజ గౌ॥ డాక్టర్ నిజాముద్దీన్ బిదన్ ఆయూరికోస్ట్ గారిది. వీరు 73 సం॥ల వయసులో మార్చి 15వ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 29, APR 2021 Issue No. 17.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

వారు ప్రాథమిక విద్య మారీషస్‌లో పొందారు. 1986 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా వీరికి స్కాలర్‌షిప్ ఇవ్వగా వీరు పాకిస్తాన్ వచ్చి మెడికల్ కళాశాలలో ప్రవేశము పొందారు. అనగా మొదట తాలీముల్ ఇస్లాం కాలెజ్ నుండి ఎఫ్.ఎస్.సి. చేశారు. అనంతరం మెడికల్ కాలెజ్‌లో ప్రవేశము పొందారు. అదే మెడికల్ కాలేజ్ నుడి ఎమ్.బి.బి.ఎస్ చేశారు. 1978 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా వీరిని నైజేరియాలోని అహ్మదియ్య క్లీనిక్‌లో ఇంచార్జి క్లీనిక్‌గా నియమించారు. 1984 సం॥ వరకు అక్కడ సేవలందించు అనుగ్రహము పొందారు. 1980 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా ఘానా పర్యటనకు వచ్చినప్పుడు అహ్మదియ్య జమాఅత్ అయూరికోస్ట్ సభ్యులు ఒక బృందం రూపంలో వచ్చి హుజూర్‌తో భేటి అయ్యే సత్కారము పొందిరి. అహ్మదియ్య జమాఅత్ ఘానాలో ఆసుపత్రులు వున్నట్లే మా ఆయూరికోస్ట్‌లో కూడ ఆసుపత్రులు తెరువవలెనని ఈ బృందం మనవి చేసెను. కావున హుజూర్ వీరి అభ్యర్థనను ఆమోదించిన తర్వాత చర్యలు మొదలైనవి. డాక్టర్ గారు 1983 మార్చి 18వ తేదీన కోలీగోస్ నుండి ఆయూరికోస్ట్ చేరుకొనిరి. అనంతరం ఆరోగ్య శాఖ మంత్రులతో భేటి అయిరి. ఎందుకనగా వారికి ఫ్రెంచ్ తెలుసు. అందుకే ఫ్రెంచ్ డాక్టర్ అవసరమున్నందున వారిని అక్కడి నుండి నైజేరియా పంపబడెను. అక్కడ అహ్మదియ్య డిస్‌పెన్సరి తెరుచుటకు వారికి అనుమతి లభించినది. 1984 సం॥ నుండి మరణించేంత వరకు వారు ఆయూరికోస్ట్‌లోనే సేవలందించు అనుగ్రహము పొందిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము వారు వసియ్యత్ చేసి వుండిరి. వీరి భార్య ఇంతకు ముందే మృతి చెందారు. వీరి ఒక కుమారుడు బషీరుద్దీన్ మహ్మూద్ బూధన్ కాగా కుమార్తె నాష్మియహ్ ముబారకహ్ గారున్నారు. అల్లాహ్ తఆలా ఈ పిల్లలను కూడ ఖిలాఫత్, జమాఅత్‌తో ముడిపడి వుండేటట్లు చేయుగాక!

అబ్దుల్ ఖయ్యూమ్ పాషా మిష్నరి ఇంచార్జి ఆయూరికోస్ట్ ఇట్లనిరి. ఆయూరికోస్ట్‌లో సుమారు 36 సం॥లు అహ్మదియ్య క్లీనిక్ ఆబీజాన్‌లో మెడికల్ ఆఫీసర్‌గా తమ సేవలందించిరి. వీరొక అనుభవజ్ఞులైన వైద్యులు, మంచి మనిషులు, అహ్మదియ్య జమాఅత్ ఆయూరికోస్ట్‌లోని ప్రముఖ పుణ్యులలో ఒకరిగా వుండిరి. నేను డాక్టర్ గారితో సుమారు 18 సం॥ల నుండి కలిసి మెలిసి వున్నాను. అన్ని విధాలా నేను వారిని ఒక మంచి వ్యక్తిగా పొందాను. ప్రతి ఒక్కరికి సహాయము చేసేవారు. జమాఅత్ పనులలో మార్గదర్శనము చేసేవారు. అతిథిమర్యాదలు చేసేవారు. సత్ప్రవర్తనలు కలిగి వుండిరి. చిరునవ్వుతో మాట్లాడేవారు. జమాఅత్‌లోని వివిధ పదవులను వారు అలంకరించిరి. దాతృత్వ మనస్కులు. పిల్లలతో చాలా ఆప్యాయతతో వ్యవహరించేవారు. క్లీనిక్‌కు వచ్చిన పిల్లలకు తరచుగా ఏదో ఒకటి కానుకగా ఇచ్చుటకు కానుకలు క్లీనిక్‌లో సిద్ధము చేసి పెట్టుకునేవారు. అనారోగ్యముతో వచ్చిన పిల్లలకు ఇచ్చేవారు. బొమ్మలు, టాఫీలు మొదలగు వస్తువులు దగ్గర పెట్టుకునేవారు. మిషన్‌లో నివసించే విద్యార్థులకు, పేద అహ్మదీ కుటుంబీకులకు చాలా సహాయము అందించేవారు.

అక్కడి ఒక ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. వారి వద్ద రోగులు లేనప్పుడు ఖుద్దామ్ (యువకులు) లేదా అన్సార్ (వయోజనుల) శిక్షణ, సంస్కరణలో నిమగ్నమయ్యేవారు. ఇందుకు ఒక్కోసారి మల్ఫూజాత్ లేదా ఖుత్బా జుమా ఫ్రెంచ్ అనువాదము చేస్తుండేవారు. తర్వాత వీటి ప్రతులు జిరాక్స్ చేయించి జమాఅత్ సభ్యులకు పంపేవారు. వారు ఎల్లప్పుడు మానవజాతి సేవకు సిద్ధముగా వుండేవారు. రోగులకు స్వంతంగా మందులు కొనిచ్చి ఇచ్చేవారు. ఇంకా పేదలకు గృహ అవసరాలకు సంబంధించిన వస్తువులు లేదా బియ్యం, నూనె వంటివి కొనుగోలు చేసి అందించేవారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ డాక్టర్ రాజా నసీర్ అహ్మద్ జఫర్ గారి భార్య సల్మా బేగం గారిది. జనవరి 24వ తేదీన 85 సం॥ల వయసులో మృతిచెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

వీరి తండ్రి రాజా ఫజల్ దాద్‌ఖాన్ గారు అల్లాహ్ తఆలా కృపానుసారము తమ కుటుంబములో మొదటి అహ్మదీలు. వీరి గురించి వీరి కుమారులు ఇట్లు వ్రాసిరి. వీరు నమాజులు చాలా పొడుగ్గా చదువుతారని మొత్తం వంశములో సామెతగా చెప్పుకుంటారు. సత్ప్రవర్తనలు, చాలా మంచి స్వభావము, సేవా దృక్పథం, నిష్టాపరత, విశ్వసనీయత, ధైర్యము, గొప్ప మనస్తత్వము కలిగి వుండిరి. ఉన్నత సాహసము, ఉత్తమ మర్యాదలు, ఓర్పు, అల్లాహ్‌పై నమ్మకము కలిగి వుండిరి. చాలా దుఆలు చేసే మహిళగా వుండేవారు. మృతురాలు అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. అల్లాహ్ తఆలా మృతురాలితో కరుణ, క్షమాగుణముతో వ్యవహరించుగాక!

మరో జనాజ అబ్దుల్ బాఖీ అర్షఫ్ చైర్మన్ అష్షిర్కతుల్ ఇస్లామీయహ్ యు.కె గారి భార్య గౌ॥ కిషోర్ తన్వీర్ అర్షఫ్ గారు ఫిబ్రవరి 27వ తేదీన 87 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

మృతురాలు చాలా సహనము, ధైర్యముతో తమ వ్యాధిని, వృద్ధాప్యమును ఎదురించి వివిధ ఇబ్బందులను భరించారు. అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు సంతృప్తితో వుంటూ తమ ప్రియమైన పోషకుని వద్దకు చేరుకొనిరి. వీరి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. ఇదే విధంగా మనుమలు, మనుమరాళ్లు వున్నారు. వీరి ఒక అల్లుడు నసీరుద్దీన్ గారు ప్రస్తుతం నాయిబ్ అమీర్ యు.కె.గా సేవలందించు అనుగ్రహము పొందుతున్నారు. నబీల్ అర్షద్ కుమారునికి కూడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె హయాంలో సేవలందించు అనుగ్రహము లభించినది. నేను కూడ ఎప్పుడైనా ఏదైనా సేవ కొరకు పిలిచినప్పుడు వెంటనే హాజరవుతారు. వారు పిల్లలను మంచిగా తీర్చిదిద్దారు. వీరు అనేక విశిష్టతలు కలిగి వుండిరి. పరిశుభ్రత పట్ల చాలా శ్రద్ధ కలిగి వుండిరి. క్రమ పద్ధతితో పనులు చేసేవారు. వీరొక విశ్వసనీయత, సత్కర్మలు కలిగి వున్న మహిళ. నమాజ్, ఉపన్యాసమునకు కట్టుబడి వుండిరి. తొలుత చందాలు చెల్లించేవారు. దాన ధర్మములు ఎంతో విశాల హృదయంతో చేసేవారు. అర్షద్ బాఖీ గారిట్లు వ్రాసిరి. వీరొక సుదీర్ఘ కాలము వరకు లండన్‌లో నివసించారు. అప్పుడు 1984 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా లండన్‌కు వలసి వచ్చినప్పుడు జమాఅత్ పనులలో నాకు చాలా సహకరించారు. ఎల్లప్పుడు జమాఅత్ సేవకు ప్రాధాన్యతనిచ్చారు. అన్ని రకాలుగా తమ ఇంటిని శాంతియుతమైన స్వర్గముగా తీర్చి దిద్దారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె ఇట్లనేవారు. శాంతిపరంగా ఇది నాకు ఇష్టమైన గృహము. వారి కుమార్తె ఇట్లనేవారు. ప్రతి స్థితిలో వారు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుకునేవారు. దుఃఖము, సుఖము రెండు పరిస్థితులలో దైవ అభీష్టమును ఆనందముతో స్వీకరించారు. ఎలాంటి ఫిర్యాదు, అసంతృప్తిని వ్యక్తపరచేవారు కాదు. సవూది అరబ్‌లో కూడ వీరు నివాసముండిరి. అక్కడ కూడ అహ్మదీయులు హజ్, ఉమ్రాహ్ కొరకు వచ్చినప్పుడు వారికి చాలా సేవ చేసే అనుగ్రహము పొందిరి. అల్లాహ్ తఆలా మృతురాలితో కరుణ, క్షమాగుణముతో వ్యవహరించుగాక!

మరో జనాజ అబ్దుర్రహ్మాన్ హుసేన్ ముహమ్మద్ ఖైర్ ఆఫ్ సూడాన్ గారిది. అబ్దుర్రహ్మాన్ హుసేన్ ముహమ్మద్ ఖైర్ 56 సం॥ల వయసులో డిశంబర్ 24వ తేదీన మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

అహ్మదియ్య జమాఅత్ గురించి విరికి పరిచయం కాక ముందు వీరు మరే ముస్లిం వర్గములో చేరలేదు. కొన్ని విశ్వాసములు ఉదా॥ ఆవాగనము, జిన్నాతుల గురించి వీరికి సందేహము వుండును. వీరి పెద్ద సోదరులు ఉస్మాన్ హుసేన్ గారు సవూది అరబ్‌లో పని చేసేవారు. అక్కడ వీరికి జమాఅత్ గురించి తెలిసినది. ఆ విషయమును వారు మృతులైన అబ్దుర్రహ్మాన్ గారికి తెలిపిరి. ఇది 2007వ సం॥లోని విషయము. తమ సోదరునితో అహ్మదియ్యత్ గురించి విన్న తర్వాత అబ్దుర్రహ్మాన్ గారికి ఎమ్.టి.ఏ. దర్శించాలని ఉత్సాహము ఏర్పడినది. అప్పుడు వారి ప్రాంతములో ఎమ్.టి.ఏ. ప్రసారాలను తిలకించుట చాలా కష్టముగా వుండేది. అందుకు వారు అనేక డిష్ అంటీనాలను మార్చినారు. చాలా నగదు వినియోగించారు. తుదకు వారికి ఎమ్.టి.ఏ. లభించినది. అనంతరం పని నుండి తిరిగి వచ్చిన తర్వాత ఎమ్.టి.ఏ. తిలకించుటయే వారి అలవాటుగా మారిపోయినది. తుదకు వారికి సంతృప్తి కలగడంతో 2010వ సం॥లో బైఅత్ చేయు అనుగ్రహము పొందారు. బైఅత్ తర్వాత వారు తమ బంధువులకు, మిత్రులకు సందేశము అందించారు. మృతులు చాలా సద్గుణములు కలిగి వుండిరి. నిరాడంబరత, అతిథి మర్యాదలు చేయుట, పేదల పెన్నిధి, సత్ప్రవర్తనలో ముందుండేవారు. 2013వ సం॥లో సూడాన్‌లో జమాఅత్ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించు అనుగ్రహము వీరికి లభించినది. ఇందుకు వారు నిస్సంకోచంగా ధనము ఖర్చు చేశారు. జమాఅత్‌లోని పేద సభ్యులకు ఈ మృతులు చాలా ఆర్థిక సహాయము చేసేవారు. సూడాన్‌లోని ఒక ప్రాంతములో చాలా బీదలైన ఒక వర్గ సభ్యులు హింసకు గురైనప్పుడు మృతులు వారికి చాలా ఆర్థిక సహాయము అందించారు. వారి అవసరాలను పూర్తి చేశారు. ప్రజల అవసరాలను కూడ తీర్చేవారు. ప్రతి శుక్రవారము తమ వాహనములో వివిధ ప్రాంతాల నుండి అహ్మదీయులను నమాజ్ కేంద్రమునకు తీసుకొని వచ్చేవారు. జుమా నమాజ్ తర్వాత వారిని మరల వారి ఇంటి వద్ద దించేవారు. అహ్మదియేతర ప్రజలు కూడ వారి ప్రవర్తనలను పొగిడేవారు. చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు. నిస్సంకోచంగా ఖర్చు చేసేవారు. సూడాన్‌లోని మొదటి కార్యవర్గ సమితిలో కూడ పని చేయు అనుగ్రహము వీరికి లభించినది. ఈ బాధ్యతను వారు చివరి వరకు చెల్లించారు. మృతుని స్మారకార్థం భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. అల్లాహ్ తఆలా వారిని కూడ జమాఅత్, ఖిలాఫత్‌తో ముడిపడి వుండేటట్లు చేయుగాక! మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

నేను చెప్పినట్లు నమాజ్ తర్వాత వీరి జనాజ నమాజ్ చదివింతును.

--- ఖుత్మా సానియా ---

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz